సంపుటి 7, సంచిక 04

న్యూ ఇండియా సమాచార్

ఆగస్టు 15 - 31, 2026
ఉచిత పంపిణీ కోసం

Follow Us @NISPIBIndia

PRADHAN MANTRI JAN-DHAN YOJANA
MERA KHATA BHAGYA VIDHATA

జన్ ధన్ నుండి
జన-గణ-మన వరకు

మహిళా సాధికారత నుంచి డిబిటి వరకు, బ్యాంకింగ్-బీమా-పెన్షన్ భద్రత నుంచి డిజిటల్ చెల్లింపుల విప్లవం వరకు గత 12 సంవత్సరాల ప్రయాణంలో జన్ ధన్ యోజన "జనుల"ను (ప్రజలు) "జన-గణ-మన"తో...అంటే జాతీయ చైతన్యం, ఆత్మగౌరవంతో అనుసంధానం చేసింది.

భారత రక్షణ రంగంపై పెరుగుతున్న ప్రపంచ విశ్వాసం

"మన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలలో గర్వం ఉప్పొంగేందుకు దోహదపడిన పలు విజయాల గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని వీర సైనికులకు నివాళి అర్పిస్తూ ఆయన 136వ ఎపిసోడ్ ను ప్రారంభించారు. మధ్యప్రదేశ్ లోని సిద్ధి జిల్లాలో జల సంరక్షణ ఉద్యమాన్ని కూడా ప్రశంసించారు. ఇవి కాకుండా దేశీయ స్వయం-సమృద్ధ రక్షణ పరికరాల రంగం గురించి, వివిధ ఒలింపియాడ్ లలో దేశం సాధించిన విజయాల గురించి కూడా మాట్లాడారు. "మన్ కీ బాత్" ప్రధానాంశాలు...

- **శౌర్య విజయ్ దివస్:** ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం నుంచి జూలై 14వ తేదీన బయలుదేరిన "శౌర్య విజయ్" మోటార్ సైకిల్ ర్యాలీ డ్రాస్ లోని కార్గిల్ యుద్ధ స్మారకం వద్ద ముగుస్తుంది. అది అందించే ఏకైక సందేశం "ఒకే ప్రయాణం, ఒకే దేశం, ఒకే వందనం" ("వన్ రైడ్, వన్ నేషన్, వన్ సెల్యూట్").

- **ఆత్మనిర్భర్ భారత్:** భారత నౌకాదళంలో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ఆధునిక యుద్ధ నౌకను దేశంలోనే డిజైన్ చేసి, దేశీయంగానే తయారు చేశారు. ఈ నౌక నిర్మాణంలో ఉపయోగించిన 75 శాతం పైగా భాగాలు దేశీయంగానే ఉత్పత్తి అయ్యాయి. పెరుగుతున్న "ఆత్మనిర్భర్ భారత్" బలానికి ఇది నిదర్శనం.

- **సంఘటిత సంకల్పశక్తి:** పినాక లాంగ్-రేంజ్ గైడెడ్ రాకెట్ ను డిఆర్‌డిఓ విజయవంతంగా ప్రయోగించింది. మన శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల ఉమ్మడి సంకల్పశక్తితోనే ఈ ఘన విజయం సాధ్యమయింది.

- **సరికొత్త శిఖరాలను అధిరోహించడం:** రక్షణ ఉత్పత్తులు, రక్షణ ఎగుమతులు, స్నేహపూర్వక దేశాలతో రాజకీయ సహకారం.. అన్నింటిలోనూ దేశం ఎప్పటికప్పుడు నూతన శిఖరాలు అధిరోహిస్తూనే ఉంది. భారత రక్షణ పరికరాలు, టెక్నాలజీపై ప్రపంచ విశ్వాసం నానాటికీ ఇనుమడిస్తోంది.

- **"వర్షపు నీటిని ఒడిసిపట్టడం":** భూమిపై పడే ప్రతీ ఒక్క వర్షపు నీటి బొట్టును సంరక్షించడం ద్వారా "వర్షపు నీటిని ఒడిసిపట్టడం" (క్యాచ్ ద రెయిన్) ప్రచారోద్యమాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చండి. నీటి చుక్క ఎక్కడ పడుతుంటే అక్కడే, అప్పటికప్పుడే సంరక్షించాలన్నదే "క్యాచ్ ద రెయిన్" ప్రచార కార్యక్రమం అందించే సందేశం.

- **దేశానికి గర్వకారణం:** జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టైటిల్ గెలుచుకున్న తొలి భారతీయురాలుగా పి.వి.సింధు నిలించింది. ఆమె సాధించిన విజయానికి దేశం యావత్తు గర్వపడుతోంది. అలాగే లండన్ లోని లార్డ్స్ మైదానంలో జరిగిన తొలి మహిళా అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లో కూడా భారత మహిళా క్రికెట్ టీమ్ విజయం సాధించింది. ఈ విజయం చారిత్రాత్మకం.

- **విక్రమ్-1:** విక్రమ్-1 ప్రయోగ విజయం ప్రతీ ఒక్క పౌరుని హృదయం గర్వంతో ఉప్పొంగేలా చేసింది. భారత అంతరిక్ష రంగంలో ఈ చారిత్రాత్మక క్షణాన్ని మనమందరం కళ్లారా చూశాం. ఇది ప్రైవేట్ రంగం అభివృద్ధి చేసిన తొలి రాకెట్.

- **ఒలింపియాడ్‌లు:** ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మాథెమెటిక్స్ ఒలింపియాడ్ లలో భారత బృందం అద్భుత ప్రతిభ ప్రదర్శించింది. వారు అనేక స్వర్ణ, రజత పతకాలు గెలుచుకున్నారు.

- **యువ శక్తి:** దేశ యువశక్తిని చూసి నేనెంతో గర్వపడుతున్నాను. ఒలింపియాడ్ లు, హ్యాకథాన్ ల సంస్కృతి దేశంలో నిలకడగా విస్తరిస్తూ ఉండడం ఆనందదాయకం. మరింత మంది యువత ఇలాంటి వేదికల్లో పాల్గొనేందుకు ఆసక్తి ప్రదర్శించి దేశ గౌరవాన్ని ఇనుమడింపచేస్తారని నేను నమ్మకంతో ఉన్నాను.

- **"వ్యర్థాల నుంచి సంపద":** బిహార్ లోని సీతామరిలో "వ్యర్థాల నుంచి సంపద" ప్రచారంలో భాగంగా రీసైకిల్ చేసిన వ్యర్థాలతో ఆకర్షణీయమైన బెంచిలు తయారు చేశారు. "రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్" అనేది కేవలం ఒక నినాదం కాదు, అది మన జీవితాల్లో అంతర్భాగమనే అంశాన్ని ఇది ప్రతిబింబించింది.

- **లోక్‌తక్ సరస్సు:** గగనతలంలో కొత్తగా కనుగొన్న భారీ పాలపుంతల సమూహానికి ఆస్ట్రో ఫిజిసిస్ట్ డాక్టర్ రోనాల్డో లాయిష్రామ్ మణిపూర్ లోని అతి పెద్ద మంచినీటి సరస్సు లోక్‌తక్ లేక్ పేరును పెట్టారు. ఈ విజయం ప్రతీ ఒక్క భారతీయునికి గర్వకారణం.

- **ఖాదీ విక్రయాలు:** గత 12 సంవత్సరాల కాలంలో దేశంలో ఖాదీ విక్రయాలు ఆరింతలు పెరిగాయి. ఖాదీ అమ్మకాలు ఇప్పుడు రూ. 8,000 కోట్ల సమీపానికి చేరాయి. రాబోయే పండుగ సీజన్ లో కనీసం ఒక్కటైనా ఖాదీ, చేనేత వస్తువు కొనాలని లేదా దేశీయ హస్తకళా ఉత్పత్తి కొనుగోలు చేయాలని నేను ప్రతీ ఒక్కరినీ అభ్యర్థిస్తున్నాను.

మన్ కీ బాత్ కోసం
ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి

న్యూ ఇండియా సమాచార్

సంపుటి 7, సంచిక 04 | ఆగస్టు 16-31, 2026

సంపాదకులు

ధీరేంద్ర ఓఝా

ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్

సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్

పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్

అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు

సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

సీనియర్ డిజైనర్

ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్

అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్

13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి

https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:

https://newindiasamachar.pib.gov.in/archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

లోపలి పేజీల్లో...

ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా చేపట్టిన ఆర్థిక కార్యక్రమం

సమ్మిళిత వృద్ధికి పునాది

ముఖపత్ర కథనం

గత 12 ఏళ్లుగా ఆర్థిక వ్యవహారాల్లో దేశం అనుసరించే వైఖరిని, దిశను మార్చివేసి తద్వారా అభివృద్ధిని పటిష్టం చేసిన చైతన్యవంతమైన పథకం ప్రధానమంత్రి జన్ ధన్ యోజన. ఈ పథకాన్ని 2014 ఆగస్టు 28వ తేదీన ప్రారంభించారు. నాటి ఈ జన్ ధన్ యోజన అనే విత్తనం సామాజిక-ఆర్థిక, సాంకేతికపరమైన సాధికారతకు ప్రతీకగా నిలిచే ఒక మహా వృక్షంగా పెరిగింది. బహుముఖీన ప్రయోజనాలు, పరివర్తిత ప్రభావంతో అది సమాజంపై చెరగని ముద్ర వేసింది. |8-21

భవిష్యత్తు రైల్వే రవాణా

హైడ్రోజెన్ రైలు

జింద్ నుంచి కానుకగా రూ.14,700 కోట్ల విలువ గల అభివృద్ధి ప్రాజెక్టులు |22-23

వైబ్రంట్ విలేజ్

వికసిత గ్రామాలు

వికసిత భారత్‌కు బలమైన పునాది

వైబ్రంట్ విలేజ్ కార్యక్రమంలో భాగస్వాములైన గ్రామాల ప్రతినిధులతో జూలై 26వ తేదీన పిఎం నరేంద్ర మోదీ భేటీ |26-27

సంక్షిప్త సమాచారం |4-5

"భవ్య-రసాయన్" పథకానికి ఆమోదముద్ర, పిఎం-కిసాన్ పథకం కొనసాగింపు
కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు |6-7

సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్య సంరక్షణ అభివృద్ధి చెందిన భారత్‌కు బలమైన పునాది
చండీగఢ్ కు రూ.4,700 కోట్ల పైబడిన విలువ గల ప్రాజెక్టులు కానుకగా అందించిన పిఎం నరేంద్ర మోదీ |24-25

దేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు...
జాతీయ క్రీడా దినోత్సవం, ఫిట్ ఇండియా 7వ వార్షికోత్సవం |30-33

13 స్వర్ణ పతకాలు సహా మొత్తం 39 పతకాలు గెలుచుకున్న భారత్
సిడబ్ల్యుజి26 లో దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేసిన భారత అథ్లెట్లు |34-35

"ఆర్టికల్ 370"కి ఉత్తమ ఫీచర్ ఫిలిం అవార్డు
2024వ సంవత్సరానికి 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన |36-37

వ్యక్తిత్వం: పోరాట యోధురాలు అవంతీబాయ్ లోధీ
ఆత్మత్యాగానికి సిద్ధపడ్డ తలవొంచని ధీర వనిత |38

జాతీయ అంతరిక్ష దినోత్సవం 23 ఆగస్టు

భారత్‌కు చెందిన తొలి ప్రైవేటు ఆర్బిటల్ లాంచ్ వాహనం

"విక్రమ్-1" ప్రయోగం విజయవంతం

ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్ బలమైన గుర్తింపును సాధిస్తోంది. తొలి ప్రైవేట్ అంతరిక్ష రాకెట్ "విక్రమ్-1" విజయమే ఇందుకు చక్కని ఉదాహరణ |28-29

Published: Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
Communication Address : Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
E-Mail : response-nis@pib.gov.in, RNI No. : DELENG/2020/78811

సంపాదకీయం...

జన్-ధన్ యోజన
ఆర్థిక సాధికారతలో అత్యంత విజయవంతమైన 12 సంవత్సరాలు

నమస్కారం!

ఆర్థిక సమ్మిళితత్వంలో (ఫైనాన్షియల్ ఇంక్లూజన్) అత్యంత ప్రధాన కార్యక్రమాల్లో ఒకటైన ప్రధానమంత్రి జన్ ధన్ యోజన 12వ వార్షికోత్సవం ఆగస్టు 28. గత 12 సంవత్సరాల కాలంలో ఈ పథకం భారత సామాజిక-ఆర్థిక రంగంలో అంతర్భాగంగా మారిపోయింది. కోట్లాది కుటుంబాల ఆర్థిక లావాదేవీలను సరళతరం చేసింది.

ఈ ప్రయాణంలో ప్రతీ ఒక్క పరివర్తన స్పష్టంగా గోచరిస్తుంది. ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లో తొలి మెట్టుగా దేశవ్యాప్తంగా 58 కోట్ల జన్-ధన్ ఖాతాలు ప్రారంభించారు. మహిళా సాధికారత ఈ పథకంలో రెండో ప్రధానాంశం. జన్ ధన్ ఖాతాల్లో 32.72 కోట్లకు పైగా అంటే సగానికి పైగా ఖాతాలు మహిళల పేరు మీదనే ప్రారంభించారు. తద్వారా కుటుంబ ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో మహిళలు సమాన భాగస్వాములయ్యారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) ఈ పథకంలోని మూడో ప్రధానాంశం. ఆర్థిక సబ్సిడీలు అందించడంలో అక్రమాలను డిబిటి నిర్మూలించడంతో పాటు పథకాల ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారులకే చేరేందుకు భరోసా ఇచ్చింది. ఈ పథకంలోని నాలుగో కీలకాంశం బీమా, పింఛను భద్రత. ఇది పేద, అట్టడుగు వర్గాలకు రక్షణ కవచాన్ని కల్పిస్తున్నాయి. ఇక ఇందులోని ఐదో కోణం డిజిటల్ చెల్లింపుల విప్లవం. దీని ద్వారా రుపే (RuPay) కార్డులు, యుపిఐ (UPI) సేవలు ప్రతీ ఒక్క గ్రామానికి నగదురహిత ఆర్థిక వ్యవస్థను అందుబాటులోకి తెచ్చాయి.

కేవలం గణాంకాల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లో ఏర్పడిన ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవంలో ఈ పథకం సాధించిన ప్రయోజనం గోచరిస్తుంది. జీవితంలోనే తొలిసారిగా బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానమైన ప్రతీ వ్యక్తి నేడు ప్రధాన ఆర్థిక స్రవంతిలో క్రియాశీల భాగస్వామి అయ్యారు.

జన్-ధన్ యోజన సాధించిన అతి పెద్ద విజయం ఇది. ఇది సగటు పౌరునికి బ్యాంకు ఖాతాలు అందించడమే కాదు "జన-గణ-మన"గా మనం వ్యవహరిస్తున్న దేశ నిర్మాణ స్ఫూర్తిని కలిగించింది. ఇది కేవలం ఒక పథకం మాత్రమే కాదు... స్వయం-సమృద్ధ దేశ విజయ గాథ. అందుకే ఈ సంచికకు ముఖపత్ర కథనంగా దీన్ని అందిస్తున్నాం.

వ్యక్తిత్వ విభాగంలో శత్రువులకు లొంగిపోవడం కన్నా ఆత్మత్యాగం బాటనే ఎంచుకున్న యోధురాలు రాణి అవంతీబాయ్ లోధీ జీవిత కథనాన్ని ప్రచురించడం జరిగింది. అలాగే 72వ జాతీయ చలనచిత్ర అవార్డులు, కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు ఈ సంచికలో ప్రచురించాం. ఇతర ఆసక్తికర అంశాల్లో జాతీయ క్రీడా దినోత్సవం, "ఫిట్ ఇండియా" ఉద్యమం (ఆగస్టు 29), జాతీయ అంతరిక్ష దినోత్సవం (ఆగస్టు 23) గురించి ప్రత్యేక కథనాలు అందిస్తున్నాం. గత 15 సంవత్సరాల కాలంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమాల వివరాలు కూడా అందించాం.

ఇక కవర్ పేజీ లోపలి భాగంలో "మన్ కీ బాత్", ఆగస్టు 16వ తేదీన భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని పురస్కరించుకుని ప్రత్యేక నివాళి వెనుక కవర్ పేజీపై ప్రచురించాం.

మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.

(ధీరేంద్ర ఓఝా)

హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికనుచదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.
https://newindiasamachar.pib.gov.in/

మెయిల్ బాక్స్

న్యూ ఇండియా సమాచార్ ఆసక్తికర, ముఖ్యమైన సమాచారం అందిస్తోంది

నా పేరు పవన్ కుమార్. నేను పోటీ పరీక్షలకు తయారవుతున్నాను. న్యూ ఇండియా సమాచార్ పత్రిక నా జ్ఞానం వికసించేందుకు సహాయపడుతోంది. ఆ పత్రిక ఆసక్తికరమైన, ముఖ్యమైన సమాచారం అందిస్తోంది. ముందు 15 రోజుల కాలంలో జరిగిన వార్తలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లోతైన విశ్లేషణలు నాలోని విమర్శనాత్మకమైన ఆలోచనలు పెరిగేందుకు దోహపడుతున్నాయి.

pawankumarpanwar2003@gmail.com

వ్యవసాయం, పరిశ్రమలు, విజ్ఞానశాస్త్రం, సాంకేతికతపై చక్కని సమాచారం ఇస్తున్నారు

న్యూ ఇండియా సమాచార్ బృందానికి నా హృదయపూర్వక అభినందనలు. నేను క్రమం తప్పకుండా ఈ పుస్తకం చదువుతాను. చాలా సంవత్సరాలుగా ఈ పత్రిక ఉచితంగా నా ఇ-మెయిల్ కు అందుతోంది. మా గ్రామస్థులు ఈ పత్రిక చదివి, అందులో అందిస్తున్న కీలక సమాచారం ద్వారా లబ్ధి పొందుతున్నారు. పాలిటికల్ సైన్స్ విద్యార్థులకు ఇది ఒక చక్కని హ్యాండ్ బుక్ గా ఉపయోగపడుతోంది. విభిన్న పథకాలు, మహిళా సాధికారత, వ్యవసాయం, పరిశ్రమలు, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలపై మా విద్యార్థులు తమ జ్ఞానం పెంచుకునేందుకు ఇది చక్కగా దోహదపడుతోంది.

babitaborthakur59170@gmail.com

నాణ్యమైన సృజనాత్మక సమాచారం అందించే ప్రయత్నం ప్రశంసనీయం

న్యూ ఇండియా సమాచార్ పత్రికలో ఒక చిన్న భాగం లేదా ఒక కాలమ్ సాధారణ ప్రజలు రాసే వ్యాసాలు ప్రచురించేందుకు కేటాయిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. దీనివల్ల సాధారణ ప్రజలు తమ ఆలోచనలు, అనుభవాలు పంచుకోవడంతో పాటు కీలకమైన సామాజికాంశాలపై సృజనాత్మక వ్యాసాలు రాసే అవకాశం కలుగుతుంది. దీనితో మరింతగా పాఠకులతో అనుసంధానత ఏర్పడటమే కాకుండా వాస్తవిక జీవిత కథనాలు ప్రచురణకు నోచుకుంటాయి, తద్వారా వైవిధ్యభరితమైన అంశాలు పాఠకులకు అందించినట్లవుతుంది. అలాగే పత్రిక ప్రచురణలో సామాజిక భాగస్వామ్యం ఏర్పడి పత్రిక మరింత విశ్వసనీయంగా మారుతుంది. నాణ్యమైన సమాచారం అందించేందుకు మీ బృందం చేస్తున్న కృషిని నేను ప్రశంసిస్తూ నేను వెలిబుచ్చిన అభిప్రాయం పత్రికకు మరింత విలువ జోడిస్తుందని ఆశిస్తున్నాను.

షాలినీ భట్నాగర్
sbhatnagar1971@gmail.com

పత్రిక కోసం ఎల్లప్పుడూ ఉత్సుకతతో ఎదురు చూస్తూ ఉంటాను

న్యూ ఇండియా సమాచార్ పత్రిక నేను క్రమం తప్పకుండా చదువుతాను. ఇది చాలా అద్భుతమైన పత్రిక అని నేను భావిస్తున్నాను. నాకు ఎప్పటికప్పుడు చక్కని సమాచారం అందిస్తూ ఉంటుంది. పత్రిక కోసం నేను ఎల్లప్పుడూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటాను. సంక్లిష్టమైన అంశాలు తేలిగ్గా అర్థం చేసుకునేందుకు నాకు ఈ పత్రిక ఎంతో సహాయపడుతోంది.

kumar.mohan5699@gmail.com

ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సీజీఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ - 110003

E-Mail: response-nis@pib.gov.in

సంక్షిప్త సమాచారం

తొలి డెంగ్యూ టీకాకు భారత్ ఆమోదం

డెంగ్యూ వ్యాధి నివారణకు ఉపయోగించే 'Qdenga' వ్యాక్సిన్ మార్కెటింగ్ కు కేంద్ర ప్రభుత్వ అనుబంధ కేంద్రీయ ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సిడిఎస్‌సిఓ) అనుమతి జారీ చేసింది. జర్మనీకి చెందిన టకేడా జిఎంబిహెచ్ (Takeda GmbH) సంస్థ ఈ వ్యాక్సిన్‌ను తయారుచేసింది. డెంగ్యూ వ్యాధి నివారణ కోసం భారతదేశంలో ఆమోదించిన తొలి వ్యాక్సిన్ ఇది. 'Qdenga' వ్యాక్సిన్ కు ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) అనుమతి లభించింది. 42 దేశాల్లో ఇప్పటికే దీనికి అనుమతులు లభించగా ఇప్పటివరకు 2.4 కోట్ల టీకాల పంపిణీ చేశారు. టీకాల నాణ్యత, భద్రత, సమర్థత విషయంలో సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం అనంతరమే దీనికి అనుమతిచ్చినట్లు సిడిఎస్‌సిఓ తెలిపింది. 4-60 సంవత్సరాల మధ్య వయస్కులైన వారికి మూడు నెలల విరామంతో రెండు డోసులలో (0, 3 నెలలు) ఈ వ్యాక్సిన్ అందిస్తారు.



రిటైర్డ్ అగ్నివీరులకు రిజర్వేషన్

విభిన్న రకాల పోస్టుల్లో అగ్నివీరులకు రిజర్వేషన్, రాయితీలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా కేంద్ర సాయుధ పోలీసు దళాలు (సిఏపిఎఎఫ్), అస్సాం రైఫిల్స్ విభాగాల్లో కానిస్టేబుల్ పోస్టుల నియామకాల్లో మాజీ అగ్నివీరులకు రిజర్వేషన్ కల్పించడం కోసం ఒక ప్రత్యేక వర్గీకరణను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వివిధ పోస్టులకు ఏర్పడే ఖాళీల్లో ఈ విభాగానికి 50% రిజర్వేషన్ కల్పించడంతోపాటు అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిలో 3 సంవత్సరాల మినహాయింపు సైతం కల్పిస్తారు. మాజీ అగ్నివీరుల తొలి బ్యాచ్ నియామకంలో అభ్యర్థులకు నిర్దిష్ట గరిష్ఠ వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు ఇస్తారు. అలాగే అగ్నివీరులకు శారీరక దారుఢ్య పరీక్ష (పిఇటి), రాత పరీక్ష నుంచి కూడా మినహాయింపు లభిస్తుంది.

రైల్వే నియామకాల్లో అగ్నివీరులకు రిజర్వేషన్

- రైల్వే శాఖలో నాన్-గెజిటెడ్ పోస్టుల నియామకంలో పే లెవెల్-1 స్థాయిలో 10%, పే లెవెల్-2 స్థాయిలో 5% రిజర్వేషన్ కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు.
- రైల్వే భద్రతా దళం (ఆర్‌పిఎఫ్) కానిస్టేబుల్ నియామకాల్లో 10% రిజర్వేషన్ కల్పిస్తారు.

అరుదైన నీలి నక్షత్రాన్ని కనుగొన్న ఖగోళ శాస్త్రవేత్తలు



నక్షత్ర మండలంలో అన్నింటి కన్నా దూరంగా విడిగా మిణుకుమిణుకుమంటున్న అరుదైన నీలి రంగు స్ట్రాగ్లర్ నక్షత్రాన్ని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐఐఏ) శాస్త్రవేత్తలు అంతర్జాతీయ శాస్త్రవేత్తల సహకారంతో కనుగొన్నారు. ఈ నక్షత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. సుమారు 9,500 కాంతి సంవత్సరాల దూరంలో "కొలిండర్ 261" నక్షత్ర సమూహం మధ్యన దీన్ని కనుగొన్నారు. సమీపంలోని నక్షత్రం నుంచి శక్తిని స్వీకరించడం ద్వారా ఇది మరింత వేడిగా, కాంతివంతంగా, భారీగా ఏర్పడుతున్నట్లు అధ్యయనాలు తెలుపుతున్నాయి. నాసాకు చెందిన టెస్ మిషన్ (TESS mission), యూరోపియన్ సదరన్ అబ్జర్వేటరీకి చెందిన భారీ టెలిస్కోప్ దీన్ని ధ్రువీకరించాయి. సమీప నక్షత్రం నుంచి పదార్థాన్ని స్వీకరించే ప్రక్రియ 5.46 బిటియన్ సంవత్సరాల క్రితమే ప్రారంభమై ఇప్పటికీ కొనసాగుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ నీలి స్ట్రాగ్లర్ నక్షత్రం పరిమాణంలో సూర్యుని కన్నా 1.67 రెట్లు పెద్దదిగా ఉన్నట్టు గుర్తించారు.

పిఎల్ఐతో ఉత్పత్తికి ఉత్తేజం

పెరిగిన పెట్టుబడులు, ఎగుమతులు; 14.15 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన

దేశంలో ఉత్పాదక సామర్థ్యాల పెంపు, పెట్టుబడుల ఆకర్షణ, ఎగుమతుల ఉత్తేజం, ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వం 14 కీలక రంగాల కోసం ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల (పిఎల్ఐ) పథకాన్ని ప్రవేశపెట్టింది. 2026 మార్చి 31 నాటికి ఈ పథకం రూ.2.40 లక్షల కోట్ల పైబడిన పెట్టుబడులు ఆకర్షించింది. 14.15 లక్షల ఉద్యోగాలు (ప్రత్యక్ష, పరోక్ష) ఏర్పడ్డాయి. అలాగే ఈ పథకంలో భాగంగా ఇప్పటివరకు రూ.15.2 లక్షల కోట్ల పైబడిన ఎగుమతులు జరిగాయి.

మొబైల్ తయారీ: ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచి దేశంలో మొబైల్ ఉత్పత్తి 2-4 రెట్లు పెరిగింది. దిగుమతులు 77% తగ్గాయి. దేశంలో వినియోగిస్తున్న ఫోన్లలో 99.2% దేశీయంగానే ఉత్పత్తి అవుతున్నాయి.

ఫార్మాస్యూటికల్స్: ఫార్మా అమ్మకాలు రూ.3.64 లక్షల కోట్లు దాటాయి. దేశీయంగా 1,931 ఔషధాలు, 191 బల్క్ డ్రగ్ ల ఉత్పత్తి ప్రారంభమైంది.

వైద్య పరికరాలు: పిఎల్ఐ పథకం కారణంగా దేశీయంగా సిటి స్కానర్లు, ఎంఆర్ఐ మెషీన్లు, క్యాత్ లాబ్‌లు, అల్ట్రా సోనోగ్రఫీ పరికరాల ఉత్పత్తి పెరిగింది. 55 రకాల వైద్య ఉత్పత్తులు దేశీయంగానే అభివృద్ధి అయ్యాయి.

విజయవంతంగా "కుశ" క్షిపణి ప్రయోగం

2026 జూలై 23వ తేదీన రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఓ) దేశీయంగా తయారైన భూ ఉపరితలం నుంచి గగనతలంలో సంచరించే సుదూర పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల "కుశ" క్షిపణిని విజయంతంగా ప్రయోగించింది. ఒడిశా తీరంలోని ఎపిజె అబ్దుల్ కలాం దీవి వేదికగా ఈ ప్రయోగం జరిగింది. అత్యధిక ఎత్తులో గగనతలంలో అమిత వేగంగా సంచరిస్తున్న ఒక ఎలక్ట్రానిక్ లక్ష్యాన్ని ఛేదించడం లక్ష్యంగా ఈ తొలి ప్రయోగం జరిగింది. ఈ క్షిపణి వ్యవస్థ ఆ లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించింది. గగనతలం ద్వారా దేశ భద్రతకు ముప్పు కలిగించే యుద్ధ విమానాలు, క్షిపణులు, మానవరహిత ఏరియల్ వాహనాలు (యుఏవి), శత్రుదేశాలకు చెందిన భారీ విమానాలు వంటి దూర తీరాల నుంచి, అధిక ఎత్తుల్లో సంచరించే లక్ష్యాలను తటస్థం చేయగల శక్తి ఈ "కుశ" క్షిపణి వ్యవస్థకు ఉంది.

అంతర్జాతీయ సైన్స్, మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్స్ 2026 లో భారత్ చారిత్రాత్మక ప్రదర్శన

ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, గణిత శాస్త్రాల్లో ప్రతిభా ప్రదర్శనకు వీలు కల్పించే ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఫర్ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథమెటిక్స్ 2026లో భారతీయ విద్యార్థులు అద్భుత ప్రతిభ ప్రదర్శించారు. తద్వారా భారతదేశ శాస్త్రీయ సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పారు. ఈ ఒలింపియాడ్ లోని నాలుగు విభాగాల్లోనూ కలిపి భారత్ 12 స్వర్ణ పతకాలు, 7 రజత పతకాలు సాధించింది. ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒలింపియాడ్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ప్రతీ ఒక్కరూ స్వర్ణ పతకాలు సాధించడం చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకుంది. సైన్స్, గణిత శాస్త్రాల్లో నేషనల్ ఒలింపియాడ్ కార్యక్రమం ప్రభావశీలతకు ఈ అసాధారణ విజయం దర్పణం పట్టింది. హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ నిపుణుల మార్గదర్శకంలో అణు ఇంధన శాఖ మద్దతుతో ఈ కార్యక్రమం నిర్వహించారు.
దేశీయ యువతలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు, వారు అంతర్జాతీయ పోటీల్లో విజయం సాధించేందుకు అవసరమైన వ్యవస్థాత్మక మద్దతును గత నాలుగు దశాబ్దాలుగా అణు ఇంధన శాఖ నిరంతరాయంగా అందిస్తోంది. ●

కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు

"భవ్య-రసాయన్" పథకానికి ఆమోదం, పిఎం-కిసాన్ పథకం కొనసాగింపు

రసాయనాల ఉత్పత్తిలో దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇందులో భాగంగానే కేంద్ర మంత్రిమండలి "భవ్య-రసాయన్" పథకానికి ఆమోదం తెలిపింది. దేశీయ కెమికల్, పెట్రో కెమికల్ వ్యవస్థలను పటిష్ఠం చేసేందుకు ఈ చర్య దోహదపడుతుంది. దీనికి తోడు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం-కిసాన్) పథకాన్ని 2026-27 నుంచి 2030-31 సంవత్సరాల మధ్య కాలంలో కొనసాగించేందుకు కూడా అనుమతి ఇచ్చింది. అలాగే మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది.

నిర్ణయం: భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన రసాయన్ లేదా భవ్య-రసాయన్ పథకాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దీనిలో భాగంగా దేశంలో మూడు ప్రత్యేక కెమికల్ పార్కులు ఏర్పాటు చేస్తారు.

ప్రభావం: 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన కేంద్ర బడ్జెట్లో ఈ పథకాన్ని ప్రకటించారు. ఇందుకోసం రూ. 3,030 కోట్లు కేటాయిస్తారు. 2026-27 నుంచి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకం అమలులో ఉంటుంది.

- ఎగువ, దిగువ వ్యవస్థల సర్వ సమగ్ర అభివృద్ధికి, రసాయన రంగం విలువ ఆధారిత వ్యవస్థలో భాగమైన అనుబంధ పరిశ్రమల స్థాపనకు ఈ పథకం దోహదపడుతుంది.
- ప్రపంచంలో భారత కెమికల్ పరిశ్రమల పోటీ సామర్థ్యాన్ని మరింతగా పెంచే విధంగా ఉత్పాదక వ్యయాల్లో పోటీ సామర్థ్యం మెరుగుపడుతుంది.
- ప్రపంచ విలువ ఆధారిత వ్యవస్థతో భారత కెమికల్ పరిశ్రమల రంగం మరింత మెరుగైన అనుసంధానత సాధిస్తుంది. దిగుమతుల ఆధారనీయత తగ్గి, ఎగుమతులు ఉత్తేజితం అవుతాయి.
- పర్యావరణ మిత్రమైన పరిశ్రమల అభివృద్ధితో సుస్థిర పారిశ్రామికాభివృద్ధికి ప్రోత్సాహం లభిస్తుంది.

నిర్ణయం: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం-కిసాన్) పథకం 2026-27 నుంచి 2030-31 వరకు కొనసాగించేందుకు అనుమతి మంజూరు చేశారు

ప్రభావం: పిఎం-కిసాన్ పథకంలో భాగంగా అందించే ఆర్థిక సహాయం సకాలంలో విత్తనాలు, ఎరువులు, నీటి పారుదల వసతుల ఏర్పాటుకు, వ్యవసాయ యంత్ర సామగ్రి కొనుగోలుకు, ఇతర వ్యవసాయ అవసరాలు తీర్చుకునేందుకు రైతులకు సహాయకారి అవుతుంది. ఇది రైతుల ఉత్పత్తి సామర్థ్యాలను మెరుగుపరచి వడ్డీ వ్యాపారులపై రైతుల ఆధారనీయతను తగ్గించింది. గ్రామీణ గృహ రంగంలో ఆర్థిక సుస్థిరతను పటిష్ఠం చేసింది.

- ఈ పథకానికి మొత్తం రూ.3.15 లక్షల కోట్ల కేటాయింపునకు ఆమోదం లభించింది.
- ఈ పథకంలో భాగంగా భూమి కలిగి ఉన్న అర్హులైన వ్యవసాయ కుటుంబాలు ఏడాదికి రూ.6,000 సహాయంగా అందుకుంటారు. ఆ సొమ్మును మూడు సమాన వాయిదాల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు.
- ఇప్పటివరకు ఈ పథకంలో భాగంగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి 23 వాయిదాల్లో రూ.4.47 లక్షల కోట్లు పైబడి నేరుగా బదిలీ చేశారు.

కేబినెట్ నిర్ణయాలపై పత్రికా సమావేశం వీక్షించేందుకు ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి.

నిర్ణయం: ఇంధన స్టోరేజి వ్యవస్థలు సహా సరస్సులు, నదుల్లో తేలియాడే సోలార్ ఫొటో వోల్టాయిక్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఉద్దేశించిన "ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన (పిఎం-ఎస్ఎస్వై)" పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

ప్రభావం: ఈ పథకంలో భాగంగా 5,000 మెగావాట్ల సామర్థ్యం గల ఫ్లోటింగ్ సోలార్ ఫొటో వోల్టాయిక్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తారు.

- దేశంలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాల పెంపునకు ఈ పథకం దోహదపడుతుంది. జాతీయ ఇంధన, వాతావరణ లక్ష్యాల సాధనకు ఈ పథకం మద్దతు ఇస్తుంది.
- దేశంలో జలవనరుల సంపూర్ణ వినియోగానికి సహాయకారి కావడంతో పాటు "వికసిత భారత్" (అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యాన్ని సాధించేందుకు ఇది దోహదపడుతుంది.
- ఇది అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చుతుంది. భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఈ పథకానికి మొత్తం కేటాయింపు రూ.5,070 కోట్లు.

నిర్ణయం: కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న బళ్లారి-గుంతకల్ రైల్వే మార్గంలో మూడు, నాలుగు రైల్వే లైన్ల అభివృద్ధి ప్రాజెక్టుకు అనుమతి మంజూరు.

ప్రభావం: ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,264 కోట్లు. 2028-29 నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలన్నది లక్ష్యం. లైన్ సామర్థ్యాలు పెంచడం వల్ల రైళ్ల రాకపోకలు మరింత మెరుగుపడతాయి. భారతీయ రైల్వే నిర్వహణా సామర్థ్యాలు విశేషంగా మెరుగుపడి, సేవల విశ్వసనీయత పెరుగుతుంది. రైల్వే కార్యకలాపాలు మరింత హేతుబద్ధం కావడంలోను, రద్దీని తగ్గించడంలోను ఈ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుంది.

- ఈ ప్రాజెక్టు కింద ప్రస్తుత భారతీయ రైల్వే నెట్ వర్క్ కు అదనంగా 46 కిలోమీటర్లు జోడవుతుంది.
- ఏడాదికి 1.6 కోట్ల టన్నుల అదనపు సరకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది. ఏడాదికి రూ. 149 కోట్ల లాజిస్టిక్ వ్యయాలు ఆదా అవుతాయి.
- 99 గ్రామాలకు రైల్వే అనుసంధానత పెరుగుతుంది. ఏడు లక్షల మంది ప్రజలకు ఇది ప్రయోజనం కల్పిస్తుంది.
- రైల్వే రూట్ సామర్థ్యాలు పెరగడం వల్ల బళ్లారి కోట, శ్రీ కుమారస్వామి దేవాలయం సహా దేశవ్యాప్తంగా పలు ప్రధాన పర్యాటక కేంద్రాలకు కనెక్టివిటీ పెరుగుతుంది.
- ఏటా 1.32 కోట్ల లీటర్ల ఇంధనం ఆదా అవుతుంది. 6.67 కోట్ల కిలోగ్రాముల కార్బన్ డయాక్సైడ్ వ్యర్థాలు తగ్గుతాయి. ఇది 27 లక్షల మొక్కలు నాటడంతో సమానం.

నిర్ణయం: సవరించిన ఖేలో ఇండియా పథకానికి ఆమోదం. జాతీయ స్పోర్ట్స్ ఫెడరేషన్లకు (ఎన్ఎస్ఎఫ్) మరింత మద్దతు.

ప్రభావం: ఈ పథకానికి 2026-27 నుంచి 2030-31 సంవత్సరాల కాలానికి రూ.36,441 కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేశారు. ఇంతకు ముందు అమలు జరిగిన ఖేలో ఇండియా పథకంతో పోల్చితే ఈ కేటాయింపు సుమారు ఎనిమిది రెట్లు అధికం.

- ఈ కొత్త పథకం దేశంలో క్రీడా మౌలిక వసతులను పటిష్ఠం చేస్తుంది. ఈ పథకం కింద జాతీయ స్పోర్ట్స్ ఫెడరేషన్లకు ఆర్థిక సహాయం పెంచుతారు.
- సామర్థ్యాల నిర్మాణానికి నిధులు అందచేస్తారు. దేశీయ అథ్లెట్లు సరికొత్త శిఖరాలకు చేరడానికి సహాయపడడంతో పాటు ప్రపంచ యవనికపై వారి ప్రతిభను ప్రదర్శించుకునేందుకు విదేశీ స్పెషలిస్టుల నైపుణ్యాలు ఉపయోగపడతాయి.

నిర్ణయం: "సముద్ర మంథన్" అంటే జాతీయ తీర ప్రాంతాల అన్వేషణ పథకానికి ఆమోదం

ప్రభావం: దేశ తీర ప్రాంతాల ఇంధన వనరుల సంపూర్ణ వినియోగానికి ఉద్దేశించిన జాతీయ స్థాయి పథకం "సముద్ర మంథన్". ఇది దీర్ఘకాలిక ఇంధన భద్రతను పటిష్ఠం చేస్తుంది. టెక్నికల్ సామర్థ్యాలు మెరుగు పడతాయి. ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తు తరాలకు సుస్థిర విలువ జోడింపు జరుగుతుంది.

- ఆఫ్షోర్ అన్వేషణ కార్యక్రమాలను ఈ పథకం విశేషంగా ఉత్తేజితం చేస్తుంది. దేశీయ ఆయిల్, గ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి.
- "మేక్ ఇన్ ఇండియా", "ఆత్మ నిర్భర్ భారత్" (స్వయం-సమృద్ధ భారత్) కార్యక్రమాలలో భాగంగా సమాంతరంగా దేశీయ తయారీ సామర్థ్యాలు పటిష్ఠమవుతాయి.
- ఈ పథకానికి 2030-31 ఆర్థిక సంవత్సరానికి రూ.84,084 కోట్ల పెట్టుబడికి ఆమోదముద్ర వేశారు.

"దేశవ్యాప్తంగా మన రైతు సోదర, సోదరీమణుల సాధికారత, సుసంపన్నతకు మేం కట్టుబడి ఉన్నాం. ఇందులో భాగంగానే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని 2030-31 వరకు కొనసాగించేందుకు అనుమతి మంజూరు చేశాం. ఇది రైతులకు విత్తనాలు, ఎరువులు వంటి అవసరాలు తీర్చేందుకు, వ్యవసాయ కార్యకలాపాలకు సహాయపడడంతో పాటు వారి ఆర్థిక స్థితిగతులను కూడా మెరుగుపరుస్తుంది. – *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

10 సంవత్సరాలు
జన్ ధన్ యోజన
ముఖపత్ర కథనం

జన్ ధన్ యోజన

ప్రజా కేంద్రక ఆర్థిక కార్యక్రమం

సార్వజనీన వృద్ధికి పటిష్ట పునాది

ఓ పుష్కర కాలం నుంచీ దేశం దశ, దిశలను సమూలంగా మార్చి, ప్రగతికి ఉత్తేజమివ్వడం ద్వారా ఆర్థిక విప్లవానికి నాంది పలికిన అత్యంత గతిశీల పథకాలలో ఒకటి 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన.' దేశ ఆర్థిక వనరులతో పేదల అవసరాలు తీరుస్తూ సామాన్యులకు సాధికారత లక్ష్యంగా 2014 ఆగస్టు 28న ఈ పథకం ప్రారంభమైంది. ఆనాడు నాటిన ఈ విత్తనం బహుముఖ మార్పుల దిశగా ప్రగాఢ ప్రభావం చూపుతూ సామాజిక, ఆర్థిక, సాంకేతిక సాధికారతల మహా వృక్షంగా విస్తరించింది...

1

లీలా బాయి పోర్టే.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం జష్‌పూర్ జిల్లా, 'కర్మితిక్ర' గ్రామంలో ఆరుగురు సభ్యులున్న కుటుంబంలోని ఒక వ్యవసాయ కూలీ. ఆ గ్రామానికి 2015లో అత్యంత సమీపంలోని బ్యాంకు 7 కిలోమీటర్ల దూరంలో ఉండేది. ఆమె కుటుంబంలో ఏ ఒక్కరికీ బ్యాంకు ఖాతా లేదు. ఈ నేపథ్యంలో 'బ్యాంకు మిత్ర' కార్యకర్త ఒకరు ఓనాడు ఆ గ్రామానికి వెళ్లారు. చేతిలో ఇమిడే ఓ సూక్ష్మ పరికరం సాయంతో ఆమె పేరిట బ్యాంకు ఖాతా తెరిపించారు. అలాగే, 'జీవన్ జ్యోతి' బీమా పథకం దరఖాస్తు నింపడంలోనూ ఆమెకు సాయపడ్డారు. అదే ఏడాది వడదెబ్బ వల్ల భర్త మరణించడంతో నిస్సహాయ స్థితిలో పడిన ఆ కుటుంబం తీవ్ర మానసిక, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. అయితే, ఈ సమాచారం అందుకున్న 'బ్యాంకు మిత్ర' కార్యకర్త వెంటనే గ్రామానికి వచ్చి, సామాజిక భద్రత పథకంలో భాగంగా వారికి బీమా రక్షణ ఉందని గుర్తు చేశారు. అవసరమైన పత్రాలన్నింటినీ నింపి, సంబంధిత కార్యాలయంలో క్లెయిమ్ దరఖాస్తు సమర్పించారు. దీనివల్ల ఆమె బ్యాంకు ఖాతాలో ₹2 లక్షల బీమా మొత్తం జమ అయింది. తద్వారా క్లిష్ట పరిస్థితులలో చిక్కుకున్న ఆమెకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఊరటనివ్వడమేగాక జీవితం ముందడుగు వేయడానికి మార్గం చూపింది.

2

మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ జిల్లా పనిహార్ గ్రామంలోని చిన్నకారు రైతు గజేంద్ర సింగ్ 2014 ఆగస్టులో జన్ ధన్ యోజన ఖాతాను ప్రారంభించారు. అంతకుముందు ఆయనకు బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన గానీ, బ్యాంకు ఖాతా గానీ లేవు. ఈ నేపథ్యంలో 'సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' బరాయ్ శాఖలో ఖాతా తెరిచి, దాన్ని వినియోగించసాగారు. అంతేగాక ఈ ఖాతాతో ఒనగూడే ప్రయోజనాలపై పొరుగు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కృషితో ఆర్థిక సార్వజనీనతపై ఆయనలోనూ అవగాహన గణనీయంగా పెరిగింది.

'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' లబ్ధిదారుల విజయగాథలు ఆత్మసంతృప్తి, ఆత్మగౌరవం, హుందాతనంతో ముడిపడి ఉంటాయి. వారి జీవనగాథ బ్యాంకు ఖాతా తెరవడంతో పరిమితమై పోకుండా మరింత విస్తరించింది. సామాజిక-ఆర్థిక రంగంలో పరిణామాత్మక శకానికి ఇలాంటి వారి ఎన్నో కథనాలు గడచిన 12 ఏళ్లుగా సాక్ష్యమిస్తున్నాయి. ఏ సమాజంలోనైనా బలమైన ఆర్థిక వ్యవస్థే విప్లవాత్మక మార్పులకు చోదక శక్తి. ఇక ఆర్థిక భద్రతకు మూలాధారం బ్యాంకు ఖాతా ఒక్కటే. అందుకే, 'జన్ ధన్ యోజన' ప్రభావం ఖాతాలు తెరవడానికే పరిమితమైపోలేదు. పుష్కర కాలం నుంచీ అనేక స్థాయిలలో వినూత్న, శాశ్వత మార్పులకు నాంది పలికింది. సామాజిక, ఆర్థిక, సాంకేతిక రంగాలు సహా ప్రపంచ వేదికలపైనా భారత్ ప్రతిష్టకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

దేశంలోని పేదలతో పాటు బ్యాంకింగ్ సేవల మాట తెలియనివారిని ఆర్థిక సేవల పరిధిలోకి తేవడం ద్వారా వారిని పేదరికపు ఊబి నుంచి వెలికి తేవడం లక్ష్యంగా 2014 ఆగస్టు 15న 'జన్ ధన్ యోజన'ను ప్రభుత్వం ప్రకటించింది. అటుపైన మరో 15 రోజుల్లోనే ఇది అమలులోకి రాగా, ప్రజా కేంద్రక ఆర్థిక కార్యక్రమానికి ఇదొక కీలక పునాదిగా నిలిచింది. అంటే– "ప్రతి కుటుంబానికి ఒక ఖాతా" నినాదాన్ని అధిగమించి "ప్రతి వయోజనుడికి" బ్యాంకు ఖాతా దిశగా విస్తరించింది. నిరుపేదలకు జన్ ధన్ ఖాతా సౌలభ్యం ఒక స్వల్ప విషయమే అనిపించినా– వారిలో ఆత్మగౌరవ భావనను ఇది ప్రోదిచేసింది. అట్టడుగు వర్గాల ప్రజలు సైతం సమష్టిగా లక్షల కోట్ల రూపాయల పొదుపుతో ఆర్థిక వృద్ధిలో తమ వంతు పాత్ర పోషించారు.

ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఒక పరిశీలన

మొత్తం జన్ ధన్ ఖాతాలు
(2026 జూలై 8 నాటికి)
58.70
కోట్లు

గ్రామీణ-పాక్షిక పట్టణ ప్రాంత ఖాతాల వాటా
సుమారు
78%

జారీ చేసిన రూపే కార్డులు సుమారు
41
కోట్లు

మహిళా ఖాతాదారుల వాటా
సుమారు
56%

మొత్తం డిపాజిట్లు
సుమారు
₹3.10
లక్షల కోట్లు

శూన్య నిల్వ ఖాతాల తగ్గుదల



ప్రధాన మంత్రిగా 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన తర్వాత వ్యవస్థలన్నిటిపైనా నిశిత అధ్యయనం చేశారు. సుపరిపాలనలో తన అనుభవం, దీర్ఘకాలిక దార్శనికతతో సామాజిక-ఆర్థిక శ్రేణిలో చిట్టచివరి వ్యక్తికీ సాధికారత కల్పన, ఆర్థిక భద్రత దిశగా ఒక వ్యవస్థ ఏర్పాటుపై ఆయన క్రమబద్ధంగా వివిధ పథకాలను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమాలన్నింటికీ 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' పునాదిగా నిలిచింది. పేదల వాకిట బ్యాంకు సేవలు లభించే విశిష్ట కార్యక్రమంగా ఇది ప్రారంభమైంది. ప్రజల సొమ్ము- అంటే వారికి చట్టబద్ధంగా చేరాల్సిన నగదు నేరుగా అందాలన్నదే దీని ప్రధాన లక్ష్యం. ఈ సమగ్ర దృక్పథంతోనే జన్ ధన్, ఆధార్, మొబైల్ (జేఏఎమ్-జామ్) అనుసంధానం ద్వారా శక్తిమంతమైన 'జామ్ త్రయం'తో ఒక పటిష్ట వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం సృష్టించింది. తద్వారా పేదలకు ఉద్దేశించిన నిధులు దారి మళ్లకుండా సమర్థంగా అరికట్టింది. అలాగే, ఇప్పుడు గృహ నిర్మాణానికి ఉద్దేశించిన నిధులు, వంటగ్యాస్ రాయితీ, ఉపాధి హామీ పథకం వేతనాలు లేదా కిసాన్ సమ్మాన్ నిధి వంటి చెల్లింపులన్నీ నేరుగా లబ్ధిదారుల ఖాతాకు జమ అవుతున్నాయి. ఒక్కమాటలో- ఎలాంటి వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరికీ ప్రత్యక్ష ప్రయోజనం లభిస్తోంది. ఇక లబ్ధిదారుల సాధికారత దిశగా స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ముద్రా వంటి పథకాలతో వారిని అనుసంధానించే యంత్రాంగం కూడా ఏర్పాటైంది. క్లుప్తంగా- 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' ఇటు సామాజిక, ఆర్థిక భద్రత కల్పిస్తూనే- అటు వ్యవస్థాపనను ప్రోత్సహించే పథకాలన్నిటికీ మూలస్తంభంగా మారింది.ఒకనాడు "పేదవాడికి బ్యాంకు ఖాతాతో పనేముంటుంది?" అనే ఆలోచన ధోరణి విస్తృతంగా ఉండేది. స్వాతంత్ర్యం వచ్చాక 68

పీఎంజెడీవై
ఖాతా విశిష్టాంశాలు - ఉచిత సదుపాయాలు

పీఎంజెడీవై ఖాతాలు 'ప్రాథమిక పొదుపు బ్యాంకు డిపాజిట్ ఖాతాలు' (బీఎస్‌బీడీఏ). పూర్తి కెవైసీ నిబంధనలు వర్తించే ఈ ఖాతాలలో నగదు నిల్వ లేదా లావాదేవీ విలువకు ఎలాంటి పరిమితులు ఉండవు.

బ్యాంకు శాఖల వద్దనే కాకుండా ఏటీఎం/సీడీఎం ల వద్ద కూడా నగదు జమ చేసే సదుపాయం ఉంటుంది.

ఏదైనా ఎలక్ట్రానిక్ విధానం లేదా కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల చెక్కుల జమ/సేకరణ ద్వారా నిధుల స్వీకరణ/రుణ సౌలభ్యం.

నెలలో డిపాజిట్ మొత్తం లేదా విలువపై ఎలాంటి పరిమితి ఉండదు.

నెలకు కనీసం నాలుగు దఫాలు (మెట్రో సహా ఏదైనా ఏటీఎం నుంచి) నగదు ఉపసంహరణ ఉచితం.

₹2 లక్షల ప్రమాద బీమా రక్షణ సహిత ఉచిత రూపే డెబిట్ కార్డు.

> పీఎం జన్ ధన్ పథకం విజయవంతం కావడంలో అలుపెరుగని కృషి చేసిన వారందరికీ నా అభినందనలు. మెరుగైన జీవన ప్రమాణాల దిశగా భారతీయులకు భరోసా ఇవ్వడంలో వారి కృషి ఎంతగానో ఫలించింది.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

ఏళ్ల పాటు దేశ జనాభాలో 68 శాతానికి బ్యాంకింగ్ వ్యవస్థ అందుబాటులో లేదు. దేశంలో బ్యాంకుల జాతీయీకరణకు 1969లో శ్రీకారం చుట్టాక 2014 దాకా పరిస్థితి అదే. అంటే– 50 కోట్ల మందికి పైగా పేదలకు కనీసం ప్రాథమిక బ్యాంకు ఖాతా కూడా ఉండేది కాదు. సమాజంలోని ఈ వర్గాలవారు బ్యాంకు గడప తొక్కడానికైనా ఎన్నడూ ధైర్యం చేయలేదు. వారి దృష్టిలో బ్యాంకు ఖాతా సంపన్నులకు మాత్రమే లభించే ప్రత్యేక హక్కు. అయితే, 2014 ఆగస్టు తర్వాత బ్యాంకు సేవలు ముంగిటకు చేరినపుడు వారిలో నమ్మకం చిగురించి, ఆత్మగౌరవం ఇనుమడించింది. నేడు వారు తమ జేబు నుంచి రూపే కార్డును సగర్వంగా బయటకు తీస్తున్నారు. ఒకప్పుడు ఈ డెబిట్ కార్డు ధనికుల సామాజిక హోదాకు ప్రతీకగా ఉండేది. కానీ, 'జన్ ధన్' ఖాతాలతో కేంద్ర ప్రభుత్వం ఈ ధోరణిని ఆమూలాగ్రం మార్చేసింది. 'జన్ ధన్' బీజం నేడు ఒక మహా వృక్షమై, శాఖోపశాఖలుగా విస్తరిస్తూ అనేక ప్రయోజన ఫలాలనిస్తోంది.

ఐదు రెట్ల ప్రభావానికి జన్ ధన్ పథకం పునాది

నేడు 58 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు జన్ ధన్ యోజన పరిధిలో ఉన్నాయి. ఈ పథకం ఇప్పుడు అందరికీ బ్యాంకింగ్ సేవల సౌలభ్యం కల్పించడమే కాకుండా సార్వజనీన వృద్ధికి బలమైన పునాది వేసింది. దేశంలో దాదాపు

10 సంవత్సరాలు
జన్ ధన్ యోజన
ముఖపత్ర కథనం

1 ప్రజా కేంద్రక ప్రభావం

వృద్ధికి మూలస్తంభం

1 దేశంలో ప్రతి కుటుంబానికీ కనీసం ఒక ప్రాథమిక బ్యాంకు ఖాతా ద్వారా ఆర్థిక సార్వజనీన భారత్‌కు పునాది పడింది.

ప్రపంచ బ్యాంకు ప్రకటించిన 'గ్లోబల్ ఫిండెక్స్-2025' నివేదిక ప్రకారం- ప్రపంచంలోని మొత్తం బ్యాంకు ఖాతాల్లో భారత వయోజన ఖాతాల వాటా **89%** పైగా నమోదైంది.

35%
2011 నాటికి వయోజన బ్యాంకు ఖాతాలు

2 శూన్య నిల్వతో ఖాతా తెరిచే సదుపాయం వల్ల నిరుపేదలు కూడా అధికారిక బ్యాంకింగ్‌తో సంధానితులయ్యే వీలు కలిగింది.

శూన్య నిల్వ ఖాతాల సంఖ్య ఇప్పుడు **10%** కన్నా తక్కువ.

3 డెబిట్ కార్డులు ఇప్పుడు హోదాకు ప్రతీక కాదు... ఆన్‌లైన్ చెల్లింపులు అసాధారణ స్థాయిలో ఉన్నాయి.

40.89 కోట్ల
రూపే కార్డులు లబ్ధిదారులకు ఉచితంగా జారీ అయ్యాయి. తద్వారా డిజిటల్ చెల్లింపులు నేడు ప్రజలకు ఒక అలవాటుగా మారిపోయింది.

4 ప్రమాద బీమా రక్షణ, ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యంతో ఖాతాదారులకు అదనపు ఆర్థిక భద్రత సమకూరింది.



34.77 లక్షల
పీఎంజెడీవై ఖాతాదారులు ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుంటుండగా, కొన్ని షరతులతో ₹10,000 దాకా ఈ సదుపాయం లభిస్తోంది.

> చివరి అంచెదాకా ఆర్థిక అనుసంధానం సాధ్యమైతే యావత్తు దేశం సమష్టిగా ముందుకు సాగుతుంది. ప్రధానమంత్రి జన్ ధన్ యోజనతో ఒనగూడిన ప్రయోజనమిదే. ప్రజలకు సామాజికంగా గౌరవం పెరగడంతో పాటు తమ భవితను తామే నిర్దేశించుకోగల శక్తి వారి సొంతమైంది.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

5

'బ్యాంకింగ్ మిత్ర', బ్యాంకుల నెట్ వర్క్ విస్తరణ, బ్యాంకు సేవలు చివరి అంచెదాకా చేరడం వంటి ప్రయోజనాలతో గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల సౌలభ్యం కలిగింది.

13.55

లక్షల 'బ్యాంకు మిత్ర' కార్యకర్తలు నేడు ప్రజలకు బ్యాంకుశాఖ రహిత సేవలను అందిస్తున్నారు.

45.68

కోట్ల ఖాతాలను గ్రామీణ, పాక్షిక-పట్టణ ప్రాంతాలలో తెరిచిన నేపథ్యంలో వీటి వాటా సుమారు 78%

6

పొదుపు సంస్కృతి, ఆర్థిక క్రమశిక్షణ పెంపొందింది.

₹3.10 లక్షల కోట్లు

తప్పనిసరి నిల్వ నిబంధన లేకపోయినా జన్ ధన్ ఖాతాల్లో జమ చేసిన మొత్తం.

ప్రతి కుటుంబం, పౌరుడు బ్యాంకింగ్ వ్యవస్థలో భాగం కావడం ఈ పథకం తొలి ప్రభావం. అలాగే, ఇదొక బ్యాంకు ఖాతాగా మాత్రమే మిగిలిపోకుండా పటిష్ట వ్యవస్థీకృత భద్రత కవచంగా రూపుదాల్చింది.

శక్తిమంతమైన 'జామ్ త్రయం'తో ప్రభుత్వ పథకాల ప్రయోజనం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావడం దీని రెండో ప్రభావం. తద్వారా అవినీతికి, నిధుల స్వాహాకు అడ్డుకట్ట పడింది. దళారుల బెడద వదిలిపోగా, సామాజిక-ఆర్థిక పథకాల ప్రయోజనాలు చిట్టచివరి అంచెలోగల వ్యక్తికీ నేరుగా అందడం మొదలైంది. దీంతో ఆర్థిక వ్యవస్థ క్రమబద్ధమై, నగదు లావాదేవీలు బ్యాంకింగ్ వ్యవస్థ పరిధిలోకి వచ్చాయి. జన్ ధన్ యోజన వల్ల పథకాల ప్రయోజనం నేరుగా లబ్ధిదారులకు బదిలీ అవుతోంది. అలాగే, పీఎం ఆవాస్ యోజన కింద పక్కా ఇళ్లు, ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, ముద్రా యోజన కింద హామీరహిత రుణాలు, పీఎం స్వామిత్వ పథకం సహా ఇతర సామాజిక సంక్షేమ కార్యక్రమాలు పేదలలో ఆత్మవిశ్వాసం నింపాయి. సామాన్యులకు సామాజిక భద్రత, సార్వజనీన వృద్ధి ద్వారా నవ శకానికి నాంది పలకడం మూడో ప్రభావం. జన్ ధన్ ఖాతాల ద్వారానే ప్రజలు



10 సంవత్సరాలు
జన్ ధన్ యోజన
ముఖపత్ర కథనం 17

2 ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ)

ప్రభావం

పాలనలో పారదర్శకత

1

జన్ ధన్-ఆధార్-మొబైల్ (జామ్ త్రయం) సంయుక్త శక్తితో ప్రభుత్వ పథకాల రాయితీలు, ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ అయ్యే వీలు కలిగింది.

52.50

లక్షల కోట్లకు పైగా నిధులు 'జామ్ త్రయం' ద్వారా పౌరుల ఖాతాలకు బదిలీ అయ్యాయి.

900

కు పైగా పథకాల నిధులు కూడా లబ్ధిదారుల ఖాతాలకు 'డీబీటీ' ద్వారా బదిలీ అయ్యాయి.

2

దళారుల బెడద తొలగిపోవడంతో అవినీతి, నిధుల దుర్వినియోగం గణనీయంగా తగ్గిపోయాయి.

డీబీటీతో ప్రజలకు సామాజిక భద్రత ప్రయోజనాల పరిధి కూడా విస్తరించింది.

3 **ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల ఆదా సహా నిజమైన లబ్ధిదారులకు నేడు అన్ని ప్రయోజనాలూ అందుతున్నాయి.**

5

₹

లక్షల కోట్లకు పైగా ప్రజా ధనం డీబీటీ వల్ల ఆదా అయింది. నకిలీ, బూటకపు గ్యాస్ కనెక్షన్లు, రేషన్ కార్డుల తొలగింపుతో పునరావృతి బాధ తప్పింది.

డీబీటీతో మొత్తం ప్రభుత్వ వ్యయంలో సబ్సిడీలకు కేటాయింపు 16 నుంచి 9 శాతానికి తగ్గింది. ప్రభుత్వ వ్యయ సామర్థ్యంలో గణనీయ మెరుగుదలకు ఇదొక నిదర్శనం.

4 **పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన, కోవిడ్ ఉపశమన పథకాల ప్రయోజనాలు అర్హులైన పౌరులకు సకాలంలో, నేరుగా చేరాయి.**

₹4.46 లక్షల కోట్లకు పైగా మొత్తాన్ని 23 విడతలుగా రైతులకు పంపిణీ చేశారు.

సహాయం పంపిణీ

9.44 కోట్ల మంది రైతు లబ్ధిదారులు.. వీరిలో మహిళలు 23 శాతం.

- పీఎం కిసాన్ తొలివిడత మొత్తం ₹2,000 ఏప్రిల్ 2020లో విడుదల చేయగా, దీనివల్ల 8.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం లభించింది.
- ఉజ్వల యోజనలో భాగంగా సుమారు 11 కోట్ల వంటగ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయగా, రాయితీలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమయ్యాయి.
- కోవిడ్-19 మహమ్మారి సమయంలో 3 కోట్ల మంది వితంతువులు, దివ్యాంగులు సహా ప్రతి లబ్ధిదారుకూ ₹1,000 వంతున ఆర్థిక సహాయం మంజూరైంది.

5

అధిక వడ్డీ వసూలు చేసే స్థానిక వ్యాపారులపై ఆధారపడాల్సిన దుస్థితిని తప్పించడంతో పాటు రుణ వలయం నుంచి విముక్తి కల్పించడంలో ఈ పథకం తోడ్పడింది.

- పీఎంజెడీవై ద్వారా పేదలు, అణగారిన వర్గాల వారికి బ్యాంకింగ్ సేవలు చేరువయ్యాయి. ఖాతాలు తెరవడం ద్వారా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం, రుణ సౌలభ్యం కలిగాయి.
- ఈ ఏడాది (2026) మార్చి నాటికి ప్రధానమంత్రి స్వనిధి పథకంలో భాగంగా సుమారు 84 లక్షల మంది వీధి వ్యాపారులకు ₹17,000 కోట్లకు పైగా హామీ రహిత రుణం లభించింది.

6

ఆర్థిక వ్యవస్థ క్రమబద్ధీకరణ

- నగదు ఆధారిత అనధికారిక లావాదేవీలన్నీ అధికారిక బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చాయి.
- శూన్య నిల్వ జన్ ధన్ ఖాతాలు తెరవడం వల్ల లోగడ డబ్బు ఇంట్లోనే ఉంచుకున్న వారికి నేడు బ్యాంకులలో దాచుకునే వీలు కలిగింది.
- వడ్డీ వ్యాపారులు లోగడ నగదు లావాదేవీలు ఆసరాగా దోపిడీకి పాల్పడితే, ఇప్పుడు ఆన్ లైన్ చెల్లింపులతో రికార్డుల నిర్వహణ సులభమైంది.

7

పేదల క్రెడిట్ స్కోరింగ్, భవిష్యత్తు రుణ అర్హతల విషయంలో వారి ఆర్థిక సమాచార జాడ కీలక పాత్ర పోషిస్తోంది.

- అనధికారిక రంగంలోని వారికి లేదా పేదరిక నేపథ్యం గలవారికి లోగడ క్రెడిట్ స్కోరు లేనందువల్ల బ్యాంకు రుణం లభించేది కాదు.. ఇప్పుడు జన్ ధన్ తో మార్గం సుగమమైంది.
- రుణ సౌలభ్యం పెరగడంతో పేద, అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. ఈ రుణాలతో వారికి తమ పిల్లల విద్యా వ్యయభారం తగ్గింది.

> **కోట్లాది ప్రజలకు.. ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవంతో పాటు ఆర్థిక సార్వజనీనతకు ఉత్తేజమివ్వడంలో జన్ ధన్ యోజన కీలక పాత్ర పోషించింది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి సామాజిక భద్రత పథకాల రక్షణ కూడా పొందగలుగుతున్నారు. జన్ ధన్ యోజన ప్రారంభమైన వేళ దీనివల్ల ఏం ఒరుగుతుంది... అసలు అదెలా పని చేస్తుంది? అంటూ చాలామంది సందేహాశ్చర్యాలు ప్రకటించారు. అయితే, పేదలకు ప్రయోజనం చేకూర్చే పథకాలన్నీ కాలక్రమేణా ఇందులో విలీనమయ్యాయి. తద్వారా సామాజిక-ఆర్థిక సాధికారతకు పునాది పడటమే కాగా, ఈ విస్తరణ కొనసాగుతోంది. దేశంలో కొందరు ప్రభుత్వ పింఛన్లు పొందుతుండగా, లోగడ దాదాపు 35 లక్షల మందికి – ఏడు రూపాయలు, ఇరవై రూపాయలు లేదా 125 రూపాయలు లేదా 250 రూపాయలు మాత్రమే.ఇక పెన్షన్ కోసం మైళ్లకు మైళ్లు ప్రయాణించే ప్రయాస తప్పేది కాదు. 'డీబీటీ' విధానం అమలుతో ఆ ప్రక్రియ సులభమై, ఈ బెడద తొలగిపోయింది. అసంఘటిత రంగంలోని కోట్లాది

3 సామాజిక భద్రత

ప్రభావం

సార్వజనీన వృద్ధి

1

జన్ ధన్ ఖాతాలను ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి సామాజిక భద్రత పథకాలతో అనుసంధానించారు.

27.8

కోట్ల మందికి పైగా చందాదారులు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో భాగంగా నమోదయ్యారు.

- ఏ కారణం వల్లనైనా మరణం సంభవిస్తే చందాదారు కుటుంబానికి ₹2 లక్షల జీవిత బీమా రక్షణ.
- వార్షిక రుసుము ₹436.. అంటే- రోజుకు ₹1.20 కన్నా తక్కువ వ్యయంతో ఈ బీమా లభిస్తుంది.

58.78

కోట్ల మంది చందాదారులు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద నమోదయ్యారు.

- మరణం లేదా శాశ్వత సంపూర్ణ వైకల్యం సంభవిస్తే ₹2 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా రక్షణ, శాశ్వత పాక్షిక వైకల్యం సంభవిస్తే ₹1 లక్ష మేర రక్షణ లభిస్తుంది.
- వార్షిక రుసుము ₹20 (సుమారు ఒక కప్పు టీ ధర)... 18-70 ఏళ్ల వయోవర్గంలో ఉన్నవారు ఈ పథకం కింద చందాదారులుగా చేరవచ్చు.

9.29

కోట్ల మంది చందాదారులు అటల్ పెన్షన్ యోజనలో చేరారు.

- ఇది ప్రభుత్వ హామీతో లభించే తొలి పెన్షన్ పథకం.. దీని కింద నెలకు ₹1,000 నుంచి ₹5,000 దాకా పెన్షన్ లభిస్తుంది.
- వయస్సు, ఎంపిక చేసుకున్న పెన్షన్ మొత్తానికి అనుగుణంగా ప్రస్తుత నెలవారీ చందా ₹42 నుంచి ₹1,454 వరకూ చెల్లించాల్సి ఉంటుంది.

2

ముద్ర యోజనలో భాగంగా రుణాలు పొందే సదుపాయంతో చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు.. ముఖ్యంగా మహిళలకు, గ్రామీణ ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.

59

కోట్లకు పైగా రుణాలు ప్రధానమంత్రి ముద్ర యోజన కింద మంజూరయ్యాయి.

₹40.76

లక్షల కోట్ల మేర వ్యవస్థాపకులకు రుణం పంపిణీ చేశారు.

> అసంఖ్యాక భారతీయులకు ఆర్థిక సార్వజననీత సహా సాధికారత కల్పన ద్వారా గౌరవప్రద జీవనం గడిపేలా జన్ ధన్ యోజన దోహదం చేసింది. అలాగే పారదర్శకత పెంపులోనూ ఎంతగానో తోడ్పడింది.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

3 పొదుపు అలవాటును ప్రోత్సహించడం వల్ల ఆర్థిక క్రమశిక్షణకు బాటలు పడటంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సామర్థ్యం ఇనుమడించింది.

రమారమి ₹3.10 లక్షల కోట్ల దాకా
నిధులు 58.70 కోట్ల జన్ ధన్ ఖాతాల కింద తప్పనిసరి నిల్వ నిబంధన లేకపోయినప్పటికీ జమయ్యాయి.

4 అసంఘటిత రంగంలోని కోట్లాది కార్మికులకు, వారి కుటుంబాలకు తొలిసారి జీవిత-ప్రమాద బీమా రక్షణ లభించింది.

31.65

కోట్ల మందికి పైగా అసంఘటిత రంగ కార్మికులు 'ఇ-శ్రమ్' పోర్టల్ లో నమోదు చేసుకున్నారు. దీనివల్ల అనేక సామాజిక-ఆర్థిక పథకాల ప్రయోజనాలను ఒకే వేదికపై పొందే అవకాశం వారికి లభించింది.

పీఎంజేడీవై ఖాతాదారులందరూ సామాజిక భద్రత బీమా పథకాల (ఉదా॥ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన)లో చందాదారులుగా చేరేందుకు, చందా మొత్తం సులువుగా చెల్లించేందుకు ప్రభుత్వం వివిధ మార్గాల్లో ప్రోత్సహిస్తోంది.

కార్మికులకు, వారి కుటుంబాలకు తొలిసారి జీవిత-ప్రమాద బీమా రక్షణ లభించింది. అంతేగాక ముద్ర యోజన లేదా ఇతరత్రా పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందే కొత్త మార్గాలను ఈ బ్యాంకు ఖాతా సుగమం చేసింది.

దేశంలోని మహిళలకు... అంటే- 'నారీశక్తి'కి సాధికారత వాస్తవ రూపుదాల్చడమే ఈ పథకంలో నాలుగో ప్రభావం. తద్వారా వారికి తొలిసారి సామాజిక-ఆర్థిక గౌరవం దక్కింది. జన్ ధన్ ఖాతాదారులలో నేడు 56 శాతానికి పైగా మహిళలే.

తమ పేర్లతో బ్యాంకు ఖాతా ఉండటం వల్ల వారికి స్వయంసమృద్ధి సాధన అవకాశాలతోపాటు కుటుంబ ఆర్థిక నిర్ణయాల్లోనూ కీలక పాత్ర దక్కింది. పొదుపు దిశగా ఆలోచన విధానంతో అధికారిక బ్యాంకింగ్ అలవడేందుకు పునాది పడింది. బ్యాంకుల ద్వారా

4 మహిళా సాధికారత

ప్రభావం

సామాజిక గౌరవం

1 జన్ ధన్ ఖాతాలలో మహిళల వాటా సుమారు 56 శాతం కాగా, వారి ఆర్థిక సాధికారత దిశగా ఇదొక కీలక మలుపుగా నిలిచింది.

2 బ్యాంకు ఖాతా తమ పేరిట ఉండటం వల్ల మహిళల స్వయంసమృద్ధి సాధన సహా కుటుంబ ఆర్థిక నిర్ణయాలలో పాలుపంచుకునే అవకాశం వారికి లభించింది.

32.72

కోట్ల జన్ ధన్ ఖాతాలు తెరవడం ద్వారా మహిళలు తమ పొదుపును బ్యాంకులో దాచుకునే వీలు కలిగింది.

75%

ఇళ్లను 'పీఎం ఆవాస్ యోజన-గ్రామీణ్'లో భాగంగా మహిళల పేరిట మంజూరు చేయడంతో వారు లేదా ఉమ్మడి యాజమాన్యంలో ఆ ఇళ్లు నమోదయ్యాయి. అలాగే, ఇతర పథకాల్లోనూ మహిళలకు ప్రాధాన్యంతో ఆర్థిక సహాయం లేదా రాయితీలు నేరుగా వారి ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

3 వివిధ పథకాల ప్రయోజనాలు, ఆర్థిక సహాయం డీబీటీ ద్వారా మహిళల ఖాతాల్లో నేరుగా జమ అవుతుండటంతో వారి సామాజిక గౌరవం కూడా ఇనుమడించింది.

మహిళా లబ్ధిదారులు

68% పీఎం ముద్ర రుణ యోజన

44% పీఎం స్వనిధి యోజన.

10

కోట్ల మందికి పైగా గ్రామీణ మహిళలు స్వయం సహాయ సంఘాలతో ముడిపడి ఉండటంతో వారికి ప్రభుత్వ చేయూత లభిస్తోంది.

సుకన్య సమృద్ధి యోజనలో భాగంగా ఆ ఖాతాల్లోనూ నిధులు జమ అవుతున్నాయి.

> మన పౌరులను సాధికారులుగా తీర్చిదిద్దే ప్రస్థానంలో జన్ ధన్ యోజన ఓ కీలక మలుపు. ఈ కార్యక్రమం ద్వారా మేం లక్షలాది మందిని ప్రధాన ఆర్థిక స్రవంతిలోకి తెచ్చాం. వేగంగా పురోగమిస్తున్న మన ఆర్థిక వ్యవస్థలో ప్రతి భారతీయుడికీ సముచిత స్థానం కల్పించాం.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

పొదుపుతో ప్రత్యేక భద్రత భావన కలిగింది. కోవిడ్-19 మహమ్మారి సమయాన జన్ ధన్ వ్యవస్థ వల్లనే కేంద్ర ప్రభుత్వం మహిళల ఖాతాలకు నేరుగా ఆర్థిక సహాయం జమ చేయగలిగింది. ఈ ఖాతాలు లేనిపక్షంలో విపత్కర పరిస్థితిలో అలాంటి సాయం పంపిణీ ఎంత కష్టమయ్యేదో ఎవరైనా సులభంగా ఊహించకోవచ్చు. సంక్షిప్తంగా- విపత్తులు లేదా సంక్షోభాల వేళ సహాయం అందించడంలోనూ జన్ ధన్ ఖాతాలు కీలక ఉపకరణంగా మారాయి.

అత్యంత మారుమూల గ్రామీణ ప్రజలు కూడా సాంకేతికంగా సాధికారత పొందడం ఈ పథకం ఐదో, ప్రధాన ప్రభావం. డిజిటల్ యూపీఐ చెల్లింపుల రంగంలో విప్లవానికి ఈ ఖాతాలు ఊతమిచ్చాయి. రూపే కార్డులు, మొబైల్ బ్యాంకింగ్ వంటివి గ్రామీణ ప్రాంతాల్లోనూ డిజిటల్ అవగాహనను పెంచాయి. భారత్ యూపీఐ నేడు ప్రపంచవ్యాప్త గుర్తింపుగల వేదికగా ఆవిర్భవించింది. జన్ ధన్ యోజన బహుముఖ ప్రభావానికి కీలక పునాదిగా నిలిచింది. ఈ పథకం ద్వారా బ్యాంకు ఖాతాలు, ఆర్థిక సేవల దిశగా అవకాశాల పరిధి విస్తరణను అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎమ్ఎఫ్),



4

కోవిడ్-19 మహమ్మారి సమయంలో మహిళా ఖాతాదారులకు తక్షణ ఉపశమన సహాయం నేరుగా బదిలీ అయింది.

₹30,600

కోట్ల మేర సహాయాన్ని కోవిడ్-19 సమయంలో 'పీఎంజెడీవై' ఖాతాలు గల 20.40 కోట్ల మంది మహిళలకు నెలకు ₹500 వంతున వరుసగా మూడు వాయిదాల్లో జమ చేశారు.

14.17

కోట్లకు పైగా వంటగ్యాస్ సిలిండర్లను ప్రధానమంత్రి ఉజ్వల యోజనలో భాగంగా కోవిడ్-19 సమయంలో సుమారు 8 కోట్ల మంది లబ్ధిదారులకు సరఫరా చేయగా, వీటిపై రాయితీ కింద ₹9,670 కోట్ల మేర డీబీటీ ద్వారా జమ చేశారు.

5

వరదలు, కరవు వంటి ఇతర విపత్తుల వేళ అత్యవసర నగదు బదిలీకి ఇదొక సంసిద్ధ వ్యవస్థగానూ ఉపయోగపడింది.

10 సంవత్సరాలు
జన్ ధన్ యోజన
ముఖపత్ర కథనం

5 డిజిటల్ ఇండియా ప్రభావం

సాంకేతిక సాధికారత

1 డిజిటల్ చెల్లింపుల విప్లవానికి యూపీఐ సహా జన్ ధన్ ఖాతాలు బలమైన పునాది వేశాయి. తద్వారా ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో డిజిటల్ లావాదేవీలు నమోదయ్యే దేశంగా భారత్ నేడు అవతరించింది.

55.49
కోట్ల మంది యూపీఐ వినియోగదారులు.

₹314
లక్షల కోట్లకు పైగా విలువగల యూపీఐ లావాదేవీలు 2025-26లో నమోదయ్యాయి.

10
దేశాలు- భూటాన్, సింగపూర్, యూఏఈ, ఫ్రాన్స్, మారిషస్, శ్రీలంక, నేపాల్, ఖతర్, గ్రీస్, కంబోడియాలలో యూపీఐ విస్తృత వినియోగంలో ఉంది.

2 గ్రామీణ-మారుమూల ప్రాంతాల్లోనూ డిజిటల్ అవగాహన విస్తరణకు రూపే కార్డులు, మొబైల్ బ్యాంకింగ్ సదుపాయాలు దోహదపడ్డాయి.

RuPay

40.89
కోట్ల రూపే డెబిట్ కార్డులను జన్ ధన్ ఖాతాదారులకు జారీ.

6.39
కోట్ల మందికి ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ (పీఎంజీదిక్ష) లో భాగంగా శిక్షణ.

3 'జన్ ధన్ దర్శక్' యాప్ ప్రకారం, బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లు 5 కిలోమీటర్ల మేర ప్రాంతాలను కవర్ చేస్తాయి.

21.6
లక్షలకు పైగా బ్యాంకింగ్ సేవా కేంద్రాలు దేశవ్యాప్తంగా ఏర్పాటు.

6
లక్షలకు పైగా (99.92%) గ్రామాలకు 5 కిలో మీటర్ల పరిధిలో (బ్యాంకు శాఖ, తపాలా చెల్లింపుల బ్యాంకు లేదా బ్యాంకు మిత్ర వంటి) బ్యాంకింగ్ సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి.

జాతీయ

అంతర్జాతీయ గుర్తింపు

1

ప్రపంచంలోనే అత్యంత భారీ ఆర్థిక సార్వజనీనత కార్యక్రమంగా ఇది ప్రపంచ బ్యాంకు సహా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ద్వారా గుర్తింపు పొందింది.

1,80,96,130

ఖాతాలను జన్ ధన్ యోజన కింద ఒకే వారం (2014 ఆగస్టు 23–29)లో ప్రజలు ప్రారంభించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోనూ ఈ ఘనత నమోదైంది.

2

ప్రపంచంలోని వర్ధమాన దేశాల్లో సార్వజనీన ఆర్థిక విధానానికి ఈ పథకం ఒక నమూనాగా నిలిచింది.

> **దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఓ కీలక మలుపు. అనేక పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు ఇదొక పునాదిగా నిలిచి, కోట్లాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చింది. ఈ పథకంతో అనేక కుటుంబాల భవిష్యత్తుకు భరోసా లభించింది. ఈ పథకం లబ్ధిదారులలో అధిక శాతం మహిళలు, గ్రామీణ ప్రజానీకమే కావడం గమనార్హం.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

ఇతర అంతర్జాతీయ సంస్థలు ప్రశంసించాయి. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ నుంచి దీనికొక ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సార్వజనీనత కార్యక్రమానికి మూలస్తంభంగా నిలిచిన 'జన్ ధన్ యోజన' నేడు అనేక వర్ధమాన దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

జీవనాడిగా రూపొందిన ప్రజా ఉద్యమం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన ఈ 12 ఏళ్ల ప్రయాణంలో 'జన్ ధన్ యోజన' ఒక ఆర్థిక పథకం స్థాయిని మించి ఎదిగింది. సామాజిక న్యాయం, పారదర్శక పాలన, ఆర్థిక సార్వజనీన వృద్ధికి ప్రతీకగా మారింది. బ్యాంకింగ్ వ్యవస్థతో ముడిపడని దేశం స్థాయి నుంచి పూర్తిస్థాయి బ్యాంకింగ్ సేవల ప్రదానం చేయగలిగే దేశంగా భారత్ రూపాంతరం చెందింది. ఈ ప్రస్థానంలో కోట్లాది పౌరులకు గౌరవం, భద్రత, స్వావలంబన కల్పించే మార్గాన్ని ఇది సుగమం చేసింది. జన్ ధన్ యోజన సాధించిన ఈ విజయంతో పాటు దాని బహుముఖ ప్రభావంతో సుపరిపాలన నుంచి స్వయంసమృద్ధి వైపు సాగుతున్న ఈ ప్రయాణం 'నవ భారత్'కు స్ఫూర్తిగా నిలుస్తూ 'వికసిత భారత్' సంకల్ప సాకారానికి నిస్సందేహంగా బాటలు వేస్తుంది. ●

జింద్ నుంచి దాదాపు ₹14,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభం

భవిష్యత్తు రైలు రవాణా

హైడ్రోజన్ రైలు

పర్యావరణ హిత రవాణా రంగం దిశగా భారత్ గణనీయ ప్రగతి సాధించింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద- 1,155 కిలోమీటర్ల పొడవైన మెట్రో నెట్ వర్క్ దేశంలో నేడు వినియోగంలో ఉంది. అంతేకాకుండా 23,000 ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దేశవ్యాప్తంగా సరికొత్త ఎక్స్‌ప్రెస్‌వేల నెట్‌వర్క్ నానాటికీ విస్తరిస్తూ కాలుష్య రహిత మౌలిక సదుపాయాల కల్పనకు ఊతమిస్తోంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జూలై 17న హర్యానాలోని జింద్-సోనిపత్ మార్గంలో భారత తొలి స్వదేశీ హైడ్రోజన్ రైలును ప్రారంభించారు. ఇది కేవలం ఒక ఆధునిక రైలుకు శ్రీకారం చుట్టడం కాకుండా స్వయంసమృద్ధ భారత్, కాలుష్య రహిత ఇంధనం, ఆధునిక రైలు రవాణాలో నవ శకారంభాన్ని సూచిస్తుంది...

రైలు, రహదారి.. వంటి అనుసంధాన ప్రాజెక్టులతో దేశమంతటా సౌకర్యం ఇనుమడిస్తూ, అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుంది. ఆ మేరకు రవాణా రంగం, అనుసంధానంపై ప్రభుత్వం నిరంతరం నిశితంగా దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా హర్యానాలోని జింద్ లో భారత తొలి హైడ్రోజన్ రైలుతోపాటు వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ– ఇతర ఇంధనాలతో నడిచే రైళ్లకు ఈ హైడ్రోజన్ రైలు పూర్తిగా భిన్నమైనదని ఆయన చెప్పారు. దీనికొక ప్రత్యేక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు అవసరమని పేర్కొన్నారు. తదనుగుణంగా జింద్ లో అన్ని ఏర్పాట్లూ చేశామని, హైడ్రోజన్ రైళ్ల కోసం త్వరలోనే మరిన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తారని వెల్లడించారు. అలాగే, ఈ రైలు నెట్ వర్క్ అవసరాలను తీర్చే కొత్త కర్మాగారాలు కూడా ఏర్పాటవుతాయన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా హర్యానా యువతకు అనేక కొత్త ఉపాధి అవకాశాలు అందివస్తాయి.

> “భారత హైడ్రోజన్ రైలు పొగ రహితం మాత్రమే కాదు.. ‘మేక్ ఇన్ ఇండియా’కు ఒక ఉజ్వల నిదర్శనం.. ఈ రైలును భారతీయ ఇంజినీర్లు రూపకల్పన చేయగా, భారతీయ కంపెనీ నిర్మించింది.
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

అత్యంత శక్తిమంతమైన హైడ్రోజన్ రైలు

3,200

అశ్విక శక్తిగల - ప్రపంచంలోనే అత్యంత పొడవైన, శక్తిమంతమైన భారతీయ రైలు.

- హైడ్రోజన్ రైళ్లు ప్రపంచవ్యాప్తంగా సుమారు 7–8 ఏళ్ల కిందటే పట్టాలెక్కినా, ప్రస్తుతం 3 లేదా 4 దేశాలకు మాత్రమే వీటిని నడిపే సామర్థ్యం ఉంది.

21వ శతాబ్దపు రైళ్లకు సరికొత్త నిర్వచనం

ఆవిరి యంత్రాలు 19వ శతాబ్దపు రైల్వేలను ఆవిష్కరించగా, ఆధునిక 20వ శతాబ్దానికి డీజిల్, విద్యుత్ రైళ్లు ప్రతీకగా నిలిచాయి. నేడు హైడ్రోజన్ రైళ్లు ఈ 21వ శతాబ్దపు రైలు రవాణాను సరికొత్తగా నిర్వచిస్తున్నాయి.

రైల్వే నెట్ వర్క్ విద్యుదీకరణ

దేశంలో 1925-2014 మధ్య- దాదాపు 90 ఏళ్ల కాలం దేశంలోని రైలు నెట్ వర్క్ విద్యుదీకరణ 30 శాతం మాత్రమే. అయితే, గత 12 ఏళ్లలోనే దాదాపు 99 శాతం విద్యుదీకరణ పూర్తయింది.

ఐదు జాతీయ రహదారులతో జింద్ అనుసంధానం

జింద్ నేడు 5 జాతీయ రహదారుల అనుసంధానిత జిల్లాగా మారింది. దీనివల్ల స్థానిక రైతులు, పశుపోషకులు తమ ఉత్పత్తులను ప్రధాన మార్కెట్లకు చౌకగా, సులభంగా తరలించగలరు. పరిశ్రమలకు, పర్యాటక రంగానికి ప్రోత్సాహం లభించడమే కాకుండా పెద్ద సంఖ్యలో ఉద్యోగ సృష్టి కూడా సాధ్యమవుతుంది.

హర్యానాకు ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి ప్రాజెక్టుల కానుక

- జింద్-సోనిపట్ మధ్య భారత తొలి హైడ్రోజన్ ఇంధన రైలు ప్రారంభం.
- హర్యానాలో ₹12,470 కోట్లకు పైగా విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన.
- ఢిల్లీ-అమృత్‌సర్-కట్రా మార్గంలో దాదాపు ₹9,680 కోట్లతో నిర్మించిన 157.92 కిలోమీటర్ల పొడవుగల 4 వరుసల పూర్తిస్థాయి ప్రవేశ నియంత్రిత ఎక్స్‌ప్రెస్‌వే దేశానికి అంకితం.
- అంబాలా-కాలా అంబ్ మధ్య (ఎన్‌హెచ్-7, ఎన్‌హెచ్ -344 పరిధిలో) 33.81 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల పాక్షిక ప్రవేశ నియంత్రిత జాతీయ రహదారి ప్రారంభం.
- జింద్-గోహానా మధ్య (ఎన్‌హెచ్ -352ఎ పరిధిలో) 40.60 కిలోమీటర్ల పొడవైన కొత్త జాతీయ రహదారి ప్రారంభం.
- హన్సీ-బర్వాలా జాతీయ రహదారి విస్తరణ ప్రాజెక్టుకు శంకుస్థాపనతో పాటు కురుక్షేత్రలో ఎలివేటెడ్ రైల్వే ట్రాక్ ప్రారంభం.
- పండిట్ నేకీ రామ్ శర్మ ప్రభుత్వ వైద్య కళాశాల (భివానీ), మహర్షి చ్యవన మెడికల్ కాలేజ్ అండ్ రావు తులారామ్ హాస్పిటల్ (కొరియావాస్, నార్నాల్) సహా కీలక వైద్య సంస్థలు దేశానికి అంకితం.
- కురుక్షేత్రలో సిక్కు మ్యూజియానికి శంకుస్థాపన.. ఆ ప్రాంత సాంస్కృతిక మౌలిక సదుపాయాలను ఇది మరింత సుసంపన్నం చేస్తుంది.

ముంబై-థానే మధ్య చారిత్రక తొలి రైలు ప్రయాణంతో హైడ్రోజన్ రైలు ప్రారంభోత్సవాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పోల్చారు. భావితరాల కోసం అత్యాధునిక కాలుష్య రహిత రవాణా వ్యవస్థకు హైడ్రోజన్ రైలుతో పాటు జింద్ నగరం కూడా ఒక ప్రతీకగా చరిత్ర పుటలకు ఎక్కుతుందని పేర్కొన్నారు. అనేక జాతీయ రహదారులతో అనుసంధానితమైన జింద్ వేదికగా మూడు కీలక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. ఢిల్లీ-అమృత్‌సర్-కట్రా ఎక్స్‌ప్రెస్‌వేలోని హర్యానా విభాగానికి ప్రారంభోత్సవంతో పాటు జింద్-గోహనా జాతీయ రహదారిని ఆయన దేశానికి అంకితం చేశారు. మరోవైపు అంబాలా-కాలా అంబ్ మధ్య నిర్మించిన 4 వరుసల రహదారితో హర్యానా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు రవాణా వ్యవస్థ సౌకర్యవంతంగా మారనుంది. ●

సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్య సంరక్షణ

'వికసిత భారత్'కు బలమైన పునాది

చండీగఢ్ కేవలం ఒక నగరం కాదు... దేశాభివృద్ధికి ఒక ఆధునిక నమూనా. ఈ పురోగమనానికి మరింత ఉత్తేజమిచ్చే కృషిలో భాగంగా జూలై 17న చండీగఢ్ లో ఆరోగ్య సంరక్షణ, విద్య, రహదారి మౌలిక సదుపాయాలు తదితర రంగాల్లో ₹4,700 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపనతోపాటు, దేశ ప్రజలకు అంకితం చేశారు. అలాగే, పంజాబ్ లోని జలంధర్‌కు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఆయన ప్రారంభించారు.

విద్య, ఇంజినీరింగ్, వైద్యం, పరిశోధన రంగాల్లోని ప్రముఖ సంస్థలన్నిటికీ నెలవైన నగరం చండీగఢ్. దేశంలో చాలా తక్కువ నగరాలకు మాత్రమే ఈ సామర్థ్యం ఉంది. భవిష్యత్తులో కొత్త సాంకేతికతలు, ఆరోగ్య సంరక్షణ, అంకుర సంస్థలు, ఆవిష్కరణలకు ఇక్కడి సంస్థలు కీలక కూడళ్లుగా ఎదుగుతాయి. ఈ నేపథ్యంలో చండీగఢ్ లో నిర్వహించిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ– 'వికసిత భారత్' దిశగా ప్రస్థానంలో ఆధునిక దృక్పథ సహిత భవిష్యత్ సాంకేతికతలు, రవాణా, ఆరోగ్య సేవల పురోగమనం కూడా అవసరమని స్పష్టం చేశారు. ప్రస్తుత తరానికేగాక భావితరాలకూ మేలుచేసే నిర్ణయాలు తీసుకుంటూ కాలానుగుణంగా మరింత బలోపేతం కాగల సంస్థలను మనం నిర్మించుకోవాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.చండీగఢ్‌లో ఆధునిక సాంకేతికతల

> **"వ్యాధులకు చికిత్సతో పాటు నివారణాత్మక ఆరోగ్య సంరక్షణపైనా నేడు మేం సమ ప్రాధాన్యంతో దృష్టి సారిస్తున్నాం. పోషణ్ అభియాన్, మిషన్ ఇంద్రధనుష్, యోగా, హెచ్.పీ.వీ టీకా, యూ-విన్ వేదిక వంటి అనేక ప్రధాన కార్యక్రమాలతో లక్షలాది ప్రజానీకానికి ప్రాణరక్షణ లభిస్తోంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

నిత్యం సరికొత్త విజయ శిఖరారోహణ

- దేశంలో 2014 నుంచి 15 కొత్త 'ఎయిమ్స్' ఏర్పాటుకు ఆమోద ముద్ర.
- దేశవ్యాప్తంగా దాదాపు 1.75 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలున్నాయి.
- దేశంలో 90 శాతానికి పైగా ప్రసవాలు ఆస్పత్రులలోనే నమోదవుతున్నాయి.

ప్రసూతి మరణాల్లో తగ్గుదల **86%**

- దేశంలో 48 కోట్లకు పైగా దూర వైద్య సంప్రదింపులు నమోదు.
- దేశంలో క్షయ వ్యాధి చికిత్స పరిధి 90 శాతానికి పైగా విస్తరించింది.
- ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం- గత పదేళ్లలో క్షయ వ్యాధి సంక్రమణ 21 శాతం తగ్గింది.

చండీగఢ్‌కు అభివృద్ధి కానుకలు

- ఆరోగ్య సంరక్షణ, విద్య, రహదారి మౌలిక సదుపాయాల రంగాల్లో ₹4,700 కోట్లకు పైగా విలువైన అనేక ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన.
- చండీగఢ్‌లోని 'పీజీఐఎంఈఆర్'లో 'అడ్వాన్స్‌డ్ మదర్ అండ్ చైల్డ్ సెంటర్', 'అడ్వాన్స్‌డ్ న్యూరోసైన్స్ సెంటర్' ప్రారంభం.
- పీఎం-ఏబీహెచ్ఐఎం' కింద 'పీజీఐఎంఈఆర్'లో అత్యాధునిక సౌకర్యాలతో 150 పడకల 'క్రిటికల్ కేర్ బ్లాక్' నిర్మాణానికి శంకుస్థాపన.
- చండీగఢ్‌లోని విద్యాసంస్థల్లో వివిధ మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన.
- అంబాలా-చండీగఢ్ కొత్త జాతీయ రహదారి (ఎన్‌హెచ్-205ఎ) పీఆర్-7 అనుసంధాన మార్గం (స్పర్) నిర్మాణానికి శంకుస్థాపన.

జలంధర్‌కు ప్రగతి కానుకలు

రైలు, రహదారి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు

₹5,470

కోట్లతో ప్రారంభోత్సవం, శంకుస్థాపన.

- 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద జలంధర్ కంటోన్మెంట్ సహా పునర్నవీకరించిన 75 రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవం.
- కర్టోలి-అంబాలా, అమృత్‌సర్ (చెహర్తా) - వారణాసి రైళ్లు ప్రారంభం.
- పంజాబ్‌లో రహదారి మౌలిక సదుపాయాల బలోపేతం దిశగా ₹3,070 కోట్లకు పైగా విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన.
- ఢిల్లీ - అమృత్‌సర్ - కట్రా ఎక్స్‌ప్రెస్‌వేలో 30.9 కిలో మీటర్ల మేర కొత్త 4 వరుసల రహదారిలో భాగమైన 'ప్యాకేజీ-6' పనులు ప్రారంభం.
- ఆరు వరుసలతో 25.2 కిలో మీటర్ల పొడవైన 'సదరన్ లుధియానా బైపాస్' కొత్త రహదారి నిర్మాణానికి శంకుస్థాపన.

నంగల్ డ్యామ్-తల్వారా - ముకేరియన్ కొత్త రైలు మార్గం నిర్మాణంలో భాగంగా దాదాపు

₹830

కోట్లతో నిర్మించిన దౌలత్‌పూర్ చౌక్-కర్టోలీ కొత్త రైలు మార్గం ప్రారంభం.

అనుసంధానం దిశగా కొన్నేళ్ల నుంచీ స్మార్ట్ ట్రాఫిక్ వ్యవస్థలు, స్మార్ట్ పార్కింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటి అనేక ప్రాజెక్టులను ₹2,500 కోట్లకు పైగా వ్యయంతో పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాల రంగాల్లో కొత్త అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రారంభించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

వికసిత గ్రామాలు

వికసిత భారతానికి దృఢమైన పునాది

వికసిత భారత్' నిర్మాణంలో పునాదులుగా నిలిచేవి వికసిత గ్రామాలే... వికసిత భారత్ దిశగా సాగుతున్న దేశ ప్రయాణం ఒక కీలక దశలో ఉంది. ఇందులో యువత కీలక పాత్ర పోషిస్తోంది. జూలై 26న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్'లో పాల్గొన్న యువతతో సంభాషించారు. దేశంలోని యువత క్షేత్రస్థాయిలో వాస్తవాలను గ్రహించినప్పుడు, వారు వికసిత భారత్ గురించిన దృక్పథాన్ని మరింత విస్తృతం చేస్తారని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కొన్ని సంవత్సరాల క్రితం ప్రారంభించిన 'మేరా యువ భారత్' (మై భారత్) వేదికలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత ఇందులో పాలుపంచుకుంటున్నారు. నేడు 'మై భారత్' స్వచ్ఛంద కార్యకర్తలు దేశవ్యాప్తంగా అభినందనీయమైన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. 'వికసిత్ భారత్ సంవాదం' నుండి 'వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్' వరకు, యువత తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్'లో పాల్గొన్నవారితో సంభాషిస్తూ, భారత యువత సరిహద్దు గ్రామాల గురించి ఎంత ఎక్కువగా తెలుసుకుంటే, భారతదేశాన్ని అంత సులభంగా అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. తద్వారా వారు దేశంలోని ప్రతి ప్రాంతంతోనూ సులభంగా మమేకమై దేశానికి నూతన బలాన్ని చేకూరుస్తారని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.నేడు దేశ సరిహద్దు ప్రాంతాలలో పర్యాటకం బాగా విస్తరిస్తోంది. ఒకప్పుడు

> **"నేటి యువతే వికసిత భారత్‌కు అసలైన శక్తి, యువతే దాని ప్రయోజనాలను పొందే ప్రధాన భాగస్వాములు. కాబట్టి, యువశక్తి నేరుగా దేశం ఎదుర్కొంటున్న సవాళ్లతో, వాటి పరిష్కారాలతో మమేకమైనప్పుడు, మన భవిష్యత్తు నిస్సందేహంగా ప్రకాశవంతంగా మారుతుంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

ప్రతినిధులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ సమావేశం

దేశవ్యాప్తంగా 245 జిల్లాలకు చెందిన
5,000+
'మై భారత్' వాలంటీర్లు ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నారు.

'మై భారత్' కార్యక్రమాల ద్వారా
2.30+
కోట్ల మంది యువత లబ్ధి పొందగా, దేశవ్యాప్తంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో 2.86 లక్షల మంది యువత పాల్గొన్నారు.

సరిహద్దు గ్రామాల్లో పర్యటించేందుకు **403** మంది వాలంటీర్లను ఎంపిక చేశారు.

భారత సరిహద్దు గ్రామాలు: దేశ రక్షణకు తొలి కవచం

భారత సరిహద్దు గ్రామాలను దేశ "తొలి గ్రామాలు"గా గుర్తించాలనే ప్రధాని దార్శనికతను నెరవేర్చడానికి 'మై భారత్' ద్వారా 'వికసిత్ వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్' ప్రారంభించారు. అభివృద్ధి చెందిన భారతదేశం వైపు సాగే ప్రయాణంలో ఈ గ్రామాలను భాగస్వామ్యులను చేయడమే దీని ప్రధాన లక్ష్యం.

రెండు విడతలుగా నిర్వహణ

'వికసిత వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్ 2026' జూన్ 4 నుండి జూన్ 30, 2026 వరకు రెండు విడతలుగా నిర్వహించారు. ఇది లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లలోని 74 సరిహద్దు గ్రామాలు ఇందులో చోటు సంపాదించుకున్నాయి.
దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆన్‌లైన్ క్విజ్ పోటీల ద్వారా ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం నుండి 400 మందికి పైగా యువతను ఎంపిక చేశారు. ఈ పోటీలో మూడు లక్షల మందికి పైగా యువతీ యువకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యకలాపాలు

'వికసిత వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్ 2026'లో భాగంగా పాల్గొన్న యువత స్థానిక సరిహద్దు గ్రామ ప్రజలతో కలిసి నివసించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన ప్రచారాలు, యువజన సదస్సులు, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, 'మినీ పంచాయతీ' నమూనాల ప్రదర్శనలు, స్థానిక చేనేత/హస్తకళాకారులతో ముఖాముఖి, వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన సంస్థల సందర్శన వంటి వివిధ కార్యకలాపాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భారత సరిహద్దు ప్రాంతాల సామాజిక-ఆర్థిక పరిస్థితులు, సాంస్కృతిక వారసత్వం, అక్కడి అభివృద్ధి ఆకాంక్షలను యువత నేరుగా తెలుసుకోగలిగారు. ఇది సమాజ భాగస్వామ్యం, జాతీయ సమైక్యత, సరిహద్దు గ్రామాల వ్యూహాత్మక ప్రాముఖ్యతపై లోతైన అవగాహనను పెంచింది.

జనావాసాలు లేక నిర్జనంగా మారిన గ్రామాలు ఇప్పుడు మళ్లీ కళకళలాడుతున్నాయి. ఆడపిల్లలు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్తున్నారు. నాణ్యమైన విద్యకు, మంచి సంపాదనకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతోంది. అంతేకాకుండా, 'వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్' సరిహద్దు గ్రామాలలో ఈ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తోంది.

ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, 21వ శతాబ్దపు ప్రపంచాన్ని తీర్చిదిద్దే శక్తి భారతీయ యువతకే ఉందనే తన బలమైన నమ్మకాన్ని మరోసారి పునరుద్ఘాటించారు. ఇదే వారి నిజమైన భవిష్యత్తు అని పేర్కొన్నారు. ●

జాతీయ అంతరిక్ష దినోత్సవం **ఆగస్టు 23**

భారత తొలి ప్రైవేట్ కక్ష్య ప్రయోగ వాహనం

విజయవంతమైన 'విక్రమ్-1' ప్రయోగం

లక్షలాది మంది భారతీయుల నైపుణ్యాలు, ప్రతిభతో మన దేశం అంతర్జాతీయ అంతరిక్ష రంగంలో ఒక బలమైన గుర్తింపును ఏర్పరచుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష రంగంలో తీసుకొచ్చిన అతిపెద్ద మార్పులే దీనికి ప్రధాన కారణం. ప్రభుత్వ ప్రగతిశీల విధానాల ఫలితంగా నేడు యువత, ప్రైవేటు సంస్థలు, అంకురాలు అపరిమితమైన అవకాశాలను పొందుతున్నాయి. దీనికి స్పష్టమైన ఉదాహరణే భారత్‌కు చెందిన తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' విజయవంతమైన ప్రయోగం. ప్రపంచ అంతరిక్ష వ్యవస్థలో భారతదేశం ఒక కీలకమైన, ప్రధానమైన శక్తిగా వేగంగా ఎదుగుతోందనడానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది.

'విక్రమ్-1' విజయవంతమైన ప్రయోగమనేది కేవలం ఒకే ఒక్క మిషన్ విజయం మాత్రమే కాదు, ఇది భారతీయ ఆవిష్కరణలు, ఘనమైన విధాన సంస్కరణలు, బలమైన ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో కూడిన ఒక కొత్త శకానికి నాంది అని చాటిచెబుతోంది. అంతర్జాతీయ అంతరిక్ష రంగంలో భారతదేశం ఒక విశ్వసనీయమైన, నమ్మకమైన, సాంకేతికంగా ముందంజలో ఉన్న భాగస్వామని ఈ మిషన్ మరింత బలోపేతం చేసిందని అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

విక్రమ్ -1 పూర్తి ప్రయోగాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

జాతీయ అంతరిక్ష దినోత్సవం దేశ యువతకు ఉత్సాహాన్ని, స్ఫూర్తినిచ్చే వేడుకగానే కాకుండా దేశానికి ఎంతో గర్వకారణమైన రోజుగా నిలుస్తోంది.



భవిష్యత్ వాణిజ్య కక్ష్య ప్రయోగ సేవలకు బలమైన పునాది

భారతదేశంలో ప్రైవేట్ రంగంలో అభివృద్ధి చేసిన మొట్టమొదటి ఆర్బిటల్ లాంచ్ వెహికల్ 'విక్రమ్-1'. ఇది లో ఎర్త్ ఆర్బిట్ (ఎల్ఈఓ) లోకి 350 కిలోగ్రాముల వరకు పేలోడ్‌ను తీసుకెళ్లే సామర్థ్యాన్ని కలిగి ఉంది. సుమారు 22 మీటర్ల ఎత్తు ఉండే ఈ ప్రయోగ నౌకలో భారతదేశ సరికొత్త స్వదేశీ సాంకేతిక పురోగతులు ఇమిడి ఉన్నాయి. పూర్తిగా కార్బన్-కాంపోజిట్‌తో తయారైన భారత తొలి ఆర్బిటల్ రాకెట్, ఆర్బిటల్ అడ్జస్ట్‌మెంట్ మాడ్యూల్‌కు శక్తినిచ్చే 100 శాతం 3డీ-ప్రింటెడ్ లిక్విడ్ ఇంజిన్, అధునాతన అల్ట్రా-లో-షాక్ న్యూమాటిక్ సెపరేషన్ సిస్టమ్, దేశంలోనే అతి పాడవైన మోనోలిథిక్ కార్బన్-కాంపోజిట్ రాకెట్ దశలలో ఒకటి ఇందులో భాగమయ్యాయి. ఈ మిషన్ విజయవంతం కావడంతో ప్రధానమైన ప్రాపల్షన్, ఏవియానిక్స్, టెలిమెట్రీ, నావిగేషన్, ఫ్లైట్-కంట్రోల్ వ్యవస్థల సామర్థ్యం నిరూపితమైంది. తద్వారా భారతదేశంలో భవిష్యత్తులో చేపట్టే వాణిజ్య కక్ష్య ప్రయోగ సేవలకు ఇది బలమైన పునాది వేసింది.



అంతరిక్ష వ్యవస్థలో వచ్చిన విప్లవాత్మక మార్పులు

2020లో ప్రవేశపెట్టిన కీలకమైన సంస్కరణల ఫలితంగా భారతదేశ అంతరిక్ష రంగంలో కీలక మార్పులు సంతరించుకున్నాయి. కేవలం కొన్ని సంవత్సరాల క్రితం అంతరిక్షరంగంలో ప్రైవేట్ ప్రయోగాలు అనే వ్యవస్థే లేని స్థితి నుండి, నేడు భారతదేశం 400 కంటే ఎక్కువ అంతరిక్ష స్టార్టప్‌లకు నిలయంగా మారింది. విక్రమ్-1ను తయారు చేసిన 'స్కైరూట్' స్టార్టప్, దేశంలోనే మొదటి స్పేస్ యూనికార్న్ గా నిలిచింది.

$9 బిలియన్లు - భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ త్వరలోనే చేరుకోబోతున్న కీలక మైలురాయి.

$44+ బిలియన్లు - రాబోయే దశాబ్దంలో అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ కోసం నిర్దేశించుకున్న జాతీయ లక్ష్యం.

విధానపరమైన సంస్కరణలు నూతన ఆవిష్కరణలను ఏ విధంగా వేగవంతం చేస్తాయో 'విక్రమ్-1' విజయం నిరూపించింది.



"విక్రమ్-1 ప్రయోగం విజయవంతం కావడం పట్ల నా హృదయపూర్వక అభినందనలు. భారతదేశపు అంతరిక్ష ప్రయాణంలో ఇదొక కీలక ఘట్టం. మన ప్రైవేట్ రంగంలో పెరుగుతున్న భాగస్వామ్యం కొత్త అవకాశాలను కల్పిస్తూ, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోంది. ఈ విజయం ఎంతో మంది యువతను పెద్ద కలలు కనడానికి, నిర్భయంగా ఆవిష్కరణలు చేయడానికి ప్రోత్సహిస్తుంది.

నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

దేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు...

క్రీడా శక్తి

భారతదేశంలో ఆగస్టు నెల క్రీడల వేడుకల మాసంగా మారింది. దేశం ప్రతి ఏటా ఆగస్టు 29న 'జాతీయ క్రీడా దినోత్సవం' జరుపుకుంటోంది, ఇది 'ఫిట్ ఇండియా' ప్రచారానికి 7వ వార్షికోత్సవం కూడా. ఫిట్ ఇండియా ప్రచారం దేశవ్యాప్తంగా ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహనను, చురుకైన భాగస్వామ్యాన్ని పెంపొందించింది. అందుకే 'జాతీయ క్రీడా విధానం 2025'లోని ఐదు మూలస్తంభాల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం క్రీడా వ్యవస్థను బలోపేతం చేస్తోంది: దేశ సమగ్రాభివృద్ధి కోసం క్రీడల శక్తిని ఉపయోగించుకోవాలనేదే దీని ప్రధాన లక్ష్యం...

హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని భారతదేశం ప్రతి ఏడాది ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2036 నాటికి ప్రపంచంలోనే అత్యుత్తమ 10 క్రీడా దేశాలలో ఒకటిగా, 2047 నాటికి టాప్-5 దేశాలలో ఒకటిగా నిలవాలనే లక్ష్యంతో దేశం క్రీడాకారులను తీర్చిదిద్దుతోంది. ప్రధాని నరేంద్ర మోదీకి పౌరుల ఆరోగ్య రక్షణే అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా ఉంది. ఫిట్ ఇండియా ఉద్యమం 2019లో ప్రారంభించడమైంది. అప్పటి నుండి ఇది దేశవ్యాప్తంగా ఒక గొప్ప ఫిట్‌నెస్ విప్లవంగా మారింది. 2025లో ఫిట్ ఇండియా ప్రచారంలో భాగంగా నిర్వహించిన క్రీడలు, ఫిట్‌నెస్ వేడుకల్లో 35 కోట్లకు పైగా ప్రజలు పాల్గొన్నారు.

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం జులై 10, 2025న 'ఖేలో భారత్ పాలసీ-2025'ను ప్రారంభించింది. ఈ కొత్త విధానం 2001నాటి జాతీయ క్రీడా విధానం స్థానంలోకి వచ్చింది. భారతదేశాన్ని ప్రపంచ క్రీడా విపణిలో అగ్రగామిగా నిలబెట్టడానికి, 2036 ఒలింపిక్ క్రీడలతో సహా అంతర్జాతీయ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రదర్శనను నిరూపించుకోవడానికి ఈ విధానంలో భాగంగా ఐదు మూలస్తంభాల దూరదృష్టిగల చట్రంపై పని ప్రారంభమైంది. ఈ విధానం మరింత ఆరోగ్యవంతమైన, నిమగ్నమైన, సాధికారత కలిగిన పౌరులను తీర్చిదిద్దడానికి తోడ్పడుతుంది.

పిల్లర్-1

అంతర్జాతీయ వేదికపై అత్యుత్తమ ప్రదర్శన

ఖేలో ఇండియా జాతీయ క్రీడాభివృద్ధి కార్యక్రమం, జాతీయ క్రీడా సమాఖ్యలకు సహాయం, జాతీయ క్రీడాభివృద్ధి నిధి, నేషనల్ సెంటర్ ఆఫ్ స్పోర్ట్స్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు వంటి కార్యక్రమాలను దీనిలో భాగంగా అమలు చేస్తున్నారు.

28,234

మంది క్రీడాకారులు, దేశవ్యాప్తంగా ఉన్న 1,066 గుర్తింపు పొందిన ఖేలో ఇండియా కేంద్రాలలో ప్రాథమిక స్థాయి శిక్షణ పొందుతున్నారు.

12,000

మంది క్రీడాకారులు 23 నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్,50కి పైగా హై-పెర్ఫార్మెన్స్ ట్రైనింగ్ సెంటర్ల సహాయాన్ని పొందుతున్నారు.

35

ఖేలో ఇండియా స్టేట్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లు-34 రాష్ట్రాలలోని 2,466 మంది క్రీడాకారులకు ఉన్నత స్థాయి శిక్షణా సహకారాన్ని అందిస్తున్నాయి.

₹6.28

లక్షల వార్షిక నిధులు, ప్రతి ఖేలో ఇండియా క్రీడాకారునికి వారి సమగ్ర శిక్షణా సహాయంలో భాగంగా అందిస్తున్నారు.

ఇందిరా గాంధీ స్టేడియంలో నేషనల్ సెంటర్ ఆఫ్ స్పోర్ట్స్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ను ఏర్పాటు చేశారు.

పిల్లర్-2

ఆర్థికాభివృద్ధికి క్రీడలు

జాతీయ క్రీడా విధానం-2025' క్రీడల ఆర్థిక సామర్థ్యాన్ని చాటి చెబుతుంది. భారతదేశంలో ప్రధాన అంతర్జాతీయ క్రీడా పోటీలను నిర్వహించే కార్యక్రమాలతో పాటు, క్రీడా పరికరాల తయారీ వ్యవస్థను బలోపేతం చేయడానికి, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

322

ఖేలో ఇండియా గుర్తింపు పొందిన అకాడమీలు - అత్యుత్తమ ప్రతిభావంతులను తీర్చిదిద్దడానికి (ప్రైవేట్ సౌకర్యాలతో సహా) ధ్రువీకరించారు.

భారతదేశం 2030లో యూత్ ఒలింపిక్ గేమ్స్, 2036లో ఒలింపిక్ గేమ్స్ నిర్వహణ కోసం వేలం వేసింది. భారతదేశం ఇప్పటివరకు ఒలింపిక్స్ కు ఆతిథ్యం ఇవ్వలేదు.

భారతదేశం 2025లో న్యూఢిల్లీలో జరిగిన ప్రారంభ ఖో-ఖో ప్రపంచ కప్ కు ఆతిథ్యమిచ్చి, పురుషుల, మహిళల రెండు విభాగాలలోనూ విజేతగా నిలిచింది.

2025లో 12వ వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి ఆతిథ్యమిచ్చిన భారత్, 6 స్వర్ణాలతో సహా మొత్తం 22 పతకాలను గెలుచుకుని తన అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసింది.

- భవిష్యత్తులో ఒలింపిక్, పారాలింపిక్ పోటీలను నిర్వహించాలనే ఆకాంక్షను దృష్టిలో ఉంచుకుని, ఆస్ట్రేలియాతో భారత్ క్రీడా సహకార రోడ్ మ్యాప్ ను రూపొందిస్తోంది.
- 2026-27 బడ్జెట్ లో క్రీడా పరికరాల తయారీ కోసం ₹500 కోట్ల పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇది క్రీడలను ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక వృద్ధికి ఒక చోదక శక్తిగా నిలబెడుతుంది.

పిల్లర్-3

సామాజికాభివృద్ధికి క్రీడలు

మహిళలు, గిరిజన వర్గాలు, దివ్యాంగుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, స్వదేశీ, సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడానికి, క్రీడలను ఒక భరోసానిచ్చే జీవనోపాధి మార్గంగా నిలబెట్టడానికి.. కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.

2,600+

అస్మిత లీగ్‌లు - ఖేలో ఇండియాలో భాగంగా మహిళల లీగ్‌లు నిర్వహించారు. వీటిలో 34 క్రీడా విభాగాల్లో 3 లక్షల మందికి పైగా మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు.

గత ఐదేళ్లలో యోగాసన, ఖో-ఖో, కబడ్డీ.. అనే మూడు స్వదేశీ క్రీడలను జాతీయ స్థాయి క్రీడా పోటీలలో చేర్చారు. మల్లఖంభ్, థాంగ్-తా, కలరిపయట్టు, గట్కా, యోగాసన క్రీడలు ఖేలో ఇండియా యూత్ గేమ్స్, ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లలో పలుమార్లు భాగమయ్యాయి.

2026-27

కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన 'ఖేలో ఇండియా మిషన్' దేశ క్రీడా వ్యవస్థలో ఒక అతిపెద్ద మార్పును తీసుకురానుంది.

పిల్లర్-4

ఒక ప్రజా ఉద్యమంగా క్రీడలు

దేశవ్యాప్త ప్రచార కార్యక్రమాలు, సమాజ ఆధారిత కార్యక్రమాల ద్వారా ప్రజల్లో క్రీడా భాగస్వామ్యాన్ని, ఫిట్‌నెస్ సంస్కృతిని ప్రోత్సహించే ప్రయత్నాలు ఇటీవలి కాలంలో పెంపొందించడం జరిగింది. అందరికీ క్రీడా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చురుగ్గా ప్రోత్సహిస్తున్నారు.

- లోక్ సభ నియోజకవర్గాల స్థాయిలో సంసద్ ఖేల్ మహోత్సవాలను నిర్వహిస్తున్నారు.
- 'ఫిట్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా 4.40 లక్షల పైచిలుకు పాఠశాలలు నమోదు చేసుకున్నాయి.
- 'సండే ఆన్ సైకిల్', 'ఫిట్ ఇండియా స్వచ్ఛత ఫ్రీడమ్ రన్','ఫిట్ ఇండియా కార్నివాల్'.. వంటి కార్యక్రమాలను ఫిట్ ఇండియా ప్రచారంలో భాగంగా ఏడాది పొడవునా నిర్వహిస్తున్నారు.
- ఫిట్‌నెస్ ప్రమాణాలను పర్యవేక్షించే 'ఫిట్ ఇండియా' మొబైల్ యాప్ ను 13 లక్షల మందికి పైగా డౌన్ లోడ్ చేసుకున్నారు.



పిల్లర్-5

విద్యా వ్యవస్థతో అనుసంధానం (ఎన్ఈపీ 2020)

జాతీయ క్రీడా విధానం చిన్ననాటి నుండే శారీరక అక్షరాస్యతను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి పెడుతుంది. జీవితకాలం ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను అందించేందుకు క్రీడలను ఒక ముఖ్యమైన పాఠ్యాంశంగా పరిగణించే 'జాతీయ విద్యా విధానం 2020' లక్ష్యాలకు ఇది అనుగుణంగా ఉంది.

- జాతీయ విద్యా విధానం- 2020 లో భాగంగా క్రీడలు, శారీరక విద్యను విద్యా వ్యవస్థలో ఒక అంతర్భాగంగా మార్చారు. విద్యార్థులు ఇప్పుడు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించే అవకాశాలు పొందుతారు.
- విద్యార్థులు, క్రీడాకారుల కోసం అకడమిక్ స్థాయిలో ప్రత్యేకమైన కోర్సులను రూపొందిస్తున్నారు.
- ఐఐటీలలో స్పోర్ట్స్ కోటా: చరిత్రలోనే మొదటిసారిగా, ఐఐటీల వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో క్రీడా కోటా కింద సీట్ల వ్యవస్థను ప్రవేశపెట్టారు.

జాతీయ క్రీడా విధానం అమలు ప్రణాళిక

అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన, క్రీడాకారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే పాలనా వ్యవస్థను ఏర్పాటుచేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. జాతీయ క్రీడా పాలనా చట్టం, 2025 తర్వాత, పారదర్శకతను నిర్ధారించే అదనపు పరిపాలనా సంస్కరణలు, చట్టాలను కూడా ప్రకటించారు.

క్రీడా సమాఖ్యల మద్దతును వినియోగించుకోవడం, క్రీడాభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని ఆకర్షించడం లక్ష్యంగా 'వన్ స్పోర్ట్ – వన్ కార్పొరేట్' విధానాన్ని ప్రకటించారు

ఒలింపిక్, క్రీడా రంగానికి చెందిన సుపరిపాలన, నైతికత, నిష్పాక్షికమైన క్రీడా సూత్రాల ఆధారంగా ఒక సమగ్ర చట్టబద్ధమైన చట్రం ద్వారా జాతీయ క్రీడా సమాఖ్యలలో జవాబుదారీతనం, పారదర్శకత, సుపరిపాలనను నిర్ధారించడమే ఈ క్రీడా చట్టాలు, నిబంధనల ముఖ్య ఉద్దేశ్యం.

జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాలు కూడా తమ స్వంత క్రీడా విధానాలను రూపొందించుకునేలా ప్రోత్సహించడానికి ఒక క్రీడా విధాన నమూనా రూపుదిద్దుకుంది.

భారత షట్లర్ పి.వి. సింధు జపాన్ ఓపెన్ 2026 టైటిల్ ను గెలుచుకుని చరిత్ర సృష్టించారు. ఈ టైటిల్ ను గెలుచుకున్న తొలి భారతీయ క్రీడాకారిణిగా సింధు నిలిచారు.

దేశ కీర్తి ప్రతిష్టలను పెంచుతున్న భారత క్రీడాకారులు

- ఐసీసీ అండర్-19 పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ 2026: భారతదేశం రికార్డు స్థాయిలో ఆరోసారి విజేతగా నిలిచి టైటిల్ ను కైవసం చేసుకుంది.
- ఖో-ఖో ప్రపంచ కప్ 2025లో భారత్ పురుషుల, మహిళల రెండు విభాగాలలోనూ స్వర్ణ పతకాలను సాధించింది.
- సెపాక్ తక్రా ప్రపంచ కప్ 2025లో భారత బృందం మొత్తం 7 పతకాలను గెలుచుకుంది.
- ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025లో భారత మహిళా క్రికెట్ జట్టు చరిత్రలో మొదటిసారిగా ఈ టైటిల్ ను గెలుచుకుంది.
- భారత్ ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ 2025ను గెలుచుకుంది.
- అంధ మహిళల టీ20 ప్రపంచ కప్ 2025లో భారత అంధుల మహిళా క్రికెట్ జట్టు టోర్నీ అంతటా ఓటమి ఎరుగకుండా విజేతగా నిలిచి, ప్రారంభ టీ20 ప్రపంచ కప్ ను కైవసం చేసుకుంది.

"భారతీయ బ్యాడ్మింటన్‌కు ఇది ఒక చరిత్రాత్మక విజయం! జపాన్ ఓపెన్ 2026లో విజయం సాధించిన పి.వి. సింధుకు హృదయపూర్వక అభినందనలు. ఆమె పట్టుదల, అసాధారణమైన నైపుణ్యం టోర్నమెంట్ అంతటా స్పష్టంగా కనిపించాయి. ఈ టైటిల్ ను గెలుచుకున్న తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె నిలవడం ఈ విజయాన్ని మరింత ప్రత్యేకంగా మార్చింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న ఎంతో మంది యువ క్రీడాకారులను ఈ క్రీడను ఎంచుకోవడానికి, అందులో రాణించడానికి ప్రేరేపిస్తుంది.

నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

కామన్వెల్త్ క్రీడల్లో దేశానికి ఖ్యాతిని తెచ్చిన భారతీయ క్రీడాకారులు

13 స్వర్ణాలతో సహా మొత్తం 39 పతకాలను గెలుచుకున్న భారత్

స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరిగిన 2026 కామన్వెల్త్ క్రీడల్లో భారత్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. 13 స్వర్ణాలు, 17 రజతాలతో సహా మొత్తం 39 పతకాలను గెలుచుకుంది. ఈ విశేషమైన ప్రదర్శనతో భారత్ పతకాల పట్టికలో నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకుంది. భారత క్రీడాకారుల విజయాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గర్వం వ్యక్తం చేశారు. 2030లో జరగబోయే కామన్వెల్త్ క్రీడల శతాబ్ది ఉత్సవాలకు ఆతిథ్యమిచ్చేందుకు భారతదేశం ఇప్పుడు పూర్తి సంసిద్ధత, పట్టుదలతో ముందుకు సాగుతోంది...

పతకాల పట్టిక

స్వర్ణం **13**

రజతం **17**

కాంస్యం **9**

మొత్తం **39**

ర్యాంక్	దేశం	స్వర్ణం	రజతం	కాంస్యం	మొత్తం పతకాలు
1.	ఆస్ట్రేలియా	70	45	56	171
2.	ఇంగ్లండ్	29	45	36	110
3.	కెనడా	19	20	23	62
4.	భారత్	13	17	9	39
5.	స్కాట్‌లాండ్	13	09	17	39

అట్టహాసంగా ముగిసిన కామన్వెల్త్ క్రీడలు 2026

స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరిగిన 2026 కామన్వెల్త్ గేమ్స్ ముగింపు వేడుకల్లో భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని, 2030లో భారత్ వేదికగా అహ్మదాబాద్ లో పోటీలను నిర్వహించాలనే దేశ సంకల్పాన్ని ప్రతిబింబించాయి. భారతదేశం ప్రదర్శించిన శక్తివంతమైన సాంస్కృతిక ప్రదర్శన వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అదే సమయంలో, తర్వాతి కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అహ్మదాబాద్ ప్రయాణ అధికారిక ఆరంభాన్నికూడా సూచించింది.

'వందేమాతరం', 'శివస్తోత్రం','సునో గౌర్ సే దునియా వాలోన్' లాంటి భావోద్వేగమైన గీతాలు స్టేడియం అంతటా ప్రతిధ్వనిస్తుండగా, భారతీయ అభిమానులు మువ్వన్నెల జెండాను చేతపట్టుకుని ఉత్సాహంగా నినాదాలు చేశారు. పెద్ద సంఖ్యలో హాజరైన అంతర్జాతీయ ప్రేక్షకులు కూడా భారతీయ సంగీతం, సాంస్కృతిక ప్రదర్శనలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య బాధ్యతలను గ్లాస్గో నుండి అహ్మదాబాద్ కు అప్పగించే ప్రక్రియ ఎంతో భావోద్వేగంగా, ప్రాతినిధ్యపూర్వకంగా జరిగింది.

ముగింపు కార్యక్రమంలో కామన్వెల్త్ క్రీడల పతాకాన్ని గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవికి అధికారికంగా అందజేశారు. దీనితో, 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే బాధ్యతను అహ్మదాబాద్ అధికారికంగా స్వీకరించింది. ఈ కామన్వెల్త్ క్రీడల చరిత్రలోనే 2030లో నిర్వహించనున్నక్రీడలకు అత్యంత ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కామన్వెల్త్ పోటీలు ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఇవి శతాబ్ది ఉత్సవాలుగా నిలవనున్నాయి. కామన్వెల్త్ క్రీడలకు రెండుసార్లు ఆతిథ్యమిచ్చిన దేశాలలో ఆస్ట్రేలియా తర్వాత భారత్ ప్రపంచంలోనే రెండవ దేశంగా నిలవనుంది.

2030లో నిర్వహించనున్న తదుపరి కామన్వెల్త్ క్రీడలకు భారతదేశంలోని అహ్మదాబాద్ వేదిక కానుంది.

బాక్సింగ్‌లో భారత్ అత్యద్భుత ప్రదర్శన

భారత బాక్సర్లు 7 స్వర్ణాలు, 3 రజతాలతో సహా మొత్తం 10 పతకాలను గెలుచుకున్నారు. కామన్వెల్త్ క్రీడల చరిత్రలో భారత్‌కు ఇది అత్యంత విజయవంతమైన బాక్సింగ్ ప్రదర్శనగా నిలిచింది. వెయిట్‌లిఫ్టింగ్, జూడో, బాక్సింగ్‌లలో భారత్ అత్యుత్తమ ప్రతిభ కనబరచగా, పారా-స్పోర్ట్స్ ఈవెంట్లలో కూడా అద్భుతమైన ప్రదర్శనను కనబరిచింది.

పతకాలు సాధిస్తూ దేశానికి ఖ్యాతిని తెస్తున్న క్రీడాకారులు

ఈ ఏడాది గ్లాస్గో వేదికగా నిర్వహించిన కామన్వెల్త్ క్రీడల్లో పరిమిత క్రీడలతో మాత్రమే నిర్వహించారు. ఇందులో భారతదేశం సంప్రదాయబద్ధంగా రాణించే కొన్ని క్రీడా విభాగాలను చేర్చలేదు. అయినప్పటికీ, భారత జట్టు ఇవే విభాగాలలో 2022 ఏడాదిలో బర్మింగ్‌హామ్ లో నిర్వహించిన క్రీడల్లో 30 పతకాలను సాధించగా, ఈసారి 39 పతకాలను గెలుచుకొని అసాధారణమైన విజయాన్ని సాధించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వం, క్రీడల పట్ల ఆయనకున్న నిబద్ధత, క్రీడాకారులకు లభిస్తున్న నిరంతర ప్రోత్సాహ ఫలితం ఇది. అంతిమంగా క్రీడారంగంలో భారత్ అంతర్జాతీయ వేదికలపై బలమైన ముద్ర వేస్తోంది.

గ్లాస్గో కామన్వెల్త్ క్రీడలలో భారత బృందం కనబరిచిన ప్రదర్శన పట్ల గర్విస్తున్నాను. భారతదేశం 13 స్వర్ణాలతో సహా మొత్తం 39 పతకాలు గెలుచుకోవడం ఎంతో ఆనందదాయకం. మన ప్రతిభావంతులైన క్రీడాకారులు అన్నీ క్రీడల్లో అసాధారణమైన నైపుణ్యాన్ని, పట్టుదలను, అంకితభావాన్ని ప్రదర్శించారు. వారి కృషి మన యువతకు స్ఫూర్తిదాయకం. భారత బృందం భవిష్యత్ ప్రయత్నాలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి



2024 ఏడాదికి 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రకటన

ఉత్తమ జాతీయ చలనచిత్రంగా ‘ఆర్టికల్ 370’

2024 సంవత్సరానికి గాను 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలను జులై 18న ప్రకటించారు. ‘ఆర్టికల్ 370’ చిత్రానికి జాతీయ ఉత్తమ చలనచిత్ర పురస్కారం లభించగా, ‘భంగార్’ ఉత్తమ నాన్-ఫీచర్ చిత్రంగా,‘రామ్-నామి’ ఉత్తమ డాక్యుమెంటరీగా పురస్కారాలను గెలుచుకున్నాయి...

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో కార్తీక్ ఆర్యన్ (‘చందూ ఛాంపియన్’), మమ్ముట్టి (‘భ్రమయుగం’) ఉత్తమ నటులుగా (ప్రధాన పాత్ర) ఎంపికయ్యారు. ఉత్తమ నటి పురస్కారాన్ని యామీ గౌతమ్ (చిత్రం: ‘ఆర్టికల్ 370’) (ప్రధాన పాత్ర) గెలుచుకున్నారు. ‘స్వాతంత్ర్య వీర్ సావర్కర్’ చిత్రానికి గాను రణదీప్ హుడాకు ఉత్తమ నూతన దర్శకుడు పురస్కారం వరించింది. వీటితో పాటు ‘కల్కి 2898 ఎడి’, ‘అమరన్’, ‘పుష్ప: ది రూల్ పార్ట్-02’, ‘భూల్ భులయ్యా 3’, ‘స్త్రీ 2’ వంటి భారీ హిట్ చిత్రాలు కూడా వివిధ రంగాల్లో ప్రధాన పురస్కారాలను కైవసం చేసుకుని, భారతీయ సినిమా విభిన్నతను, విశిష్టతను ప్రతిబింబించాయి.

ఈ పురస్కారాలను జయరాజ్ (ఫీచర్ ఫిల్మ్ జ్యూరీ ఛైర్‌పర్సన్), అసిమ్ సిన్హా (నాన్-ఫీచర్ ఫిల్మ్ జ్యూరీ ఛైర్‌పర్సన్), ఎ. చంద్రశేఖర్ (సినిమాపై ఉత్తమ రచన జ్యూరీ ఛైర్‌పర్సన్) ప్రకటించారు. జాతీయ చలనచిత్ర పురస్కారాలు భారతీయ సినీ రంగంలో అత్యున్నత, ప్రతిష్టాత్మక పురస్కారాలుగా నిలుస్తాయి. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిర్వహించే ఈ వార్షిక వేడుక భారతీయ సినిమాలోని వైవిధ్యాన్ని, కళాత్మకతను, సామాజిక ప్రాముఖ్యతను చాటిచెబుతుంది.

ఉత్తమ నటి పురస్కారాన్ని పొందిన యామీ గౌతమ్

జాతీయ ఉత్తమ చలన చిత్రంగా ఎంపికైన ‘ఆర్టికల్ 370’

ఉత్తమ నటులు: చందూ ఛాంపియన్ చిత్రానికిగాను కార్తీక్ ఆర్యన్, భ్రమయుగం చిత్రానికి గాను మమ్ముట్టి ఉత్తమ నటుడు పురస్కారాలను గెలుచుకున్నారు.



కార్తీక్ ఆర్యన్

మమ్ముట్టి



'స్వాతంత్ర్య వీర్ సావర్కర్' చిత్రానికి గాను రణదీప్ హుడా ఉత్తమ నూతన దర్శకుడు పురస్కారాన్ని గెలుచుకున్నారు.

'భంగార్' చిత్రం ఉత్తమ నాన్-ఫీచర్ ఫిలిమ్ పురస్కారాన్ని గెలుచుకుంది.

'రామ్-నామి' ఉత్తమ డాక్యుమెంటరీగా అవార్డును గెలుచుకుంది.



బ్లాక్‌బస్టర్ చిత్రాలుగా నిలిచిన 'కల్కి 2898 ఎడి', 'పుష్ప: ది రూల్ పార్ట్ 02', 'స్త్రీ 2', 'అమరన్' వంటి భారీ హిట్ చిత్రాలు జాతీయ చలనచిత్ర పురస్కారాలలో పలు అవార్డులు సొంతం చేసుకున్నాయి.

ఆత్మత్యాగానికి సిద్ధపడ్డ తలవొంచని ధీర వనిత

దేశాన్ని దాస్య శృంఖలాల నుండి విముక్తి చేయడానికి, బ్రిటీష్ అణచివేతను నిరోధించడానికి పోరాడిన వారిలో రాణి అవంతీబాయి లోధీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. 1857 తిరుగుబాటులో కీలక పాత్ర పోషించిన రాణి అవంతీబాయి సుపరిపాలనకు ఒక ఉదాహరణగా నిలవడమే కాకుండా, తన జీవితకాలమంతా మాతృభూమి గౌరవానికి కట్టుబడి ఉంది. ఆమె జీవిత కథ ఎల్లప్పుడూ దేశానికి గర్వకారణంగా నిలుస్తూనే ఉంటుంది.

జననం: 16, ఆగస్టు 1831 | మరణం: 20, మార్చి 1858

దేశం గర్వించదగ్గ ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధురాలు అవంతీబాయి, మధ్యప్రదేశ్ లోని సీయోనీలో 1831 ఆగస్టు 16న జన్మించారు. అమె చిన్నతనం నుంచే తన తండ్రి జుఝార్ సింగ్ వద్ద కత్తిసాము, గురిచూసి కాల్చడం, గుర్రపు స్వారీలలో శిక్షణ పొందారు. ఆమె రామ్‌గఢ్ రాజైన లక్ష్మణ్ సింగ్ లోధీ కుమారుడైన యువరాజు విక్రమాదిత్యను వివాహం చేసుకున్నారు. రాజు అనారోగ్యం పాలుకావడం, వారసులు చిన్నవారు కావడంతో, రాణి రాజ్య బాధ్యతలను స్వీకరించి, తనను తాను సమర్థురాలైన పాలకురాలిగా నిరూపించుకున్నారు. ఆ సమయంలో, బ్రిటీష్ వారు దేశంలోని సంస్థానాలను ఆక్రమించుకోవడానికి వివిధ విధానాలను రూపొందిస్తున్నారు. 'దత్తత సిద్ధాంతం' కింద, రామ్‌గఢ్‌ను స్వాధీనం చేసుకోవడానికి బ్రిటీష్ వారు ఒక 'కోర్ట్ ఆఫ్ వార్డ్స్'ను ఏర్పాటు చేశారు. దీనికి నిరసనగా, రాణి అవంతీబాయి తిరుగుబాటు బాకా ఊదారు. పొరుగు రాజులు, జమీందార్లను ఏకం చేయడానికి ఆమె గాజులతో కూడిన లేఖలను పంపారు. ఈ చర్య విప్లవంలో ఒక ప్రత్యేకమైన సంకేతంగా మారింది. ఆమె తన లేఖలో ఇలా రాసింది: ''బ్రిటీష్ వారితో పోరాడటానికి సిద్ధంగా ఉండండి, లేదా గాజులు తొడుక్కుని ఇంట్లో కూర్చోండి.'' 1857 స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడటానికి యువతను సన్నద్ధం చేసి ఆమె అసాధారణమైన నాయకత్వాన్ని ప్రదర్శించారు.

ఖైరీ యుద్ధంలో, ఆమె తన వ్యూహాత్మక చతురతను ఉపయోగించి బ్రిటీష్ కమాండర్ వాడింగ్‌టన్‌ను వెనక్కి తగ్గేలా చేసి, తన ప్రాంతాన్ని విముక్తి చేశారు. అంతేకాకుండా, ఆమె మరికొన్ని ప్రాంతాలను విముక్తి చేయడం ద్వారా తన శౌర్యాన్ని, దృఢ సంకల్పాన్ని నిరూపించుకున్నారు. బ్రిటీష్ వారి భారీ సైన్యం చుట్టుముట్టినప్పుడు,

> **వీరనారి రాణి అవంతీబాయి లోధీ జీవితం ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తికి ఒక అసమానమైన ఉదాహరణ. 1857 తిరుగుబాటు సమయంలో, ఆమె బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడారు, లొంగిపోవడం కంటే వీరమరణాన్ని ఎంచుకున్నారు. ఆమె చేసిన త్యాగం దేశం పట్ల అంకితభావానికి, ఆత్మగౌరవానికి శాశ్వతమైన సందేశాన్ని అందిస్తుంది. ఆమె జయంతి సందర్భంగా నా వినమ్ర పూర్వక నివాళులు.**
>
> *– అమిత్ షా, కేంద్ర హోం మంత్రి*

ఆమె దేవహర్‌గఢ్ కొండలలో వీరోచితంగా పోరాడారు. 1858 మార్చి 20న, బ్రిటీష్ వారికి చిక్కిపోతానని గ్రహించి, తన సొంత కత్తితోనే ప్రాణత్యాగం చేసి దేశం కోసం అత్యున్నత బలిదానాన్ని అందించింది.

దేశ గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని, స్వాతంత్ర్యాన్ని సాధించడానికి సర్వస్వం త్యాగం చేసిన అవంతీబాయి 'భారత జోన్ ఆఫ్ ఆర్క్'గా పేరు ఘటించారు. ఆమె మహిళా సాధికారతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు. ఆమె గౌరవార్థం తపాలా శాఖ ఒక స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. ఆమెకు నివాళిగా జబల్‌పూర్‌లోని బార్గి డ్యామ్‌కు 'రాణి అవంతీబాయి సాగర్' అని నామకరణం చేశారు.

Narendra Modi
@narendramodi

बीते 12 वर्षों में हमारी सरकार ने स्वास्थ्य सेवाओं के क्षेत्र में देश का सामर्थ्य बढ़ाया है, जिससे आज लोगों को इलाज की बेहतर सुविधाएं मिल रही हैं। हमारे प्रयासों का एक बड़ा परिणाम यह भी है कि भारत मेडिकल टूरिज्म का एक अहम डेस्टिनेशन बन रहा है।



Rajnath Singh
@rajnathsingh

राष्ट्रीय सुरक्षा केवल सैनिकों की जिम्मेदारी नहीं है, बल्कि यह 140 करोड़ देशवासियों का सामूहिक दायित्व भी है। देश के हर नागरिक में सैनिक जैसी चेतना अवश्य होनी चाहिए। प्रत्येक भारतीय के भीतर राष्ट्र प्रथम का भाव, अनुशासन और कर्तव्यनिष्ठा सदैव जागृत रहनी चाहिए।

Amit Shah
@AmitShah

'हर घर तिरंगा' अभियान ने पूरे देश को राष्ट्रीय भावना से जोड़ा है। इस वर्ष भी पूरे उत्साह और सम्मान के साथ इस अभियान को जन आंदोलन के रूप में आगे बढ़ाना है: PM श्री @narendramodi जी

Nitin Gadkari
@nitin_gadkari

महाराष्ट्र के भविष्य की कनेक्टिविटी का नया प्रतीक बनेगा तालेगांव-चाकण-शिक्रापुर कॉरिडोर!

#PragatiKaHighway #GatiShakti

Nirmala Sitharaman Office
@nsitharamanoffc

भारत में प्रतिभा और क्षमता की कोई कमी नहीं है। यही शक्ति इसे वैश्विक क्षमता केंद्रों (जीसीसी) के लिए एक पसंदीदा गंतव्य बनाती है।

दुनिया भर की कंपनियां भारतीय लोगों के कौशल, सृजनात्मकता और सूझ-बूझ के कारण यहां आ रही हैं।

कला, परंपरा और संस्कृति के क्षेत्रों में भी इसी प्रकार का एक बड़ा अवसर साकार होने की प्रतीक्षा कर रहा है।

भारत की कलात्मक विरासत एक ऐसी सुदृढ़ क्षमता है, जो वैश्विक बाजारों में अपनी पहचान बनाने के लिए पूरी तरह तैयार है।

Kiren Rijiju
@KirenRijiju

18 जुलाई को भारत के एक युवा स्टार्टअप ने एक बड़ी सिद्धी प्राप्त की है। विश्व के बहुत कम ही देश है, जहाँ इस प्रकार से प्राइवेट साहस हुए हैं और भारत के युवाओं ने अंतरिक्ष में उड़ान भरी है: माननीय प्रधानमंत्री श्री @narendramodi जी

#Parliament
#MonsoonSession2026

Govt okays chemical parks scheme, expansion of K'taka-Andhra rly line

Neha LM Tripathi
letters@hindustantimes.com

NEW DELHI: The Union Cabinet on Friday approved the Bharat Audyogik Vikas Yojana Rasayan (BHAVYA Rasayan) scheme with a financial outlay of ₹3,030 crore to establish three dedicated chemical parks across the country.

The scheme, which was announced in the Union Budget for FY2026-27, will have a total outlay of ₹3,030 crore, including ₹3,000 crore for developing common infrastructure and basic utilities inside the parks and ₹30 crore towards administrative expenditure.

The scheme will be implemented over five years, from FY2026-27 to FY2030-31.

"The Centre would provide a grant of up to ₹1,000 crore per park. This will be subject to a minimum contribution of ₹500 crore by the concerned State Government/Implementing Agency," said Ashwini Vaishnaw, minister of railways, information and broadcasting, and electronics and IT, at a press briefing.

THE BHAVYA RASAYAN SCHEME HAS AN OUTLAY OF ₹3,030 CRORE. WHILE THE RAIL LINE ON BALLARI – GUNTAKAL SECTION WILL BE BUILT AT THE COST OF ₹1,264 CRORE

BHAVYA-Rasayan Scheme marks an important step towards strengthening India's chemical and petrochemical ecosystem," Prime Minister Narendra Modi said on X.

In another decision, the Cabinet Committee on Economic Affairs, chaired by Prime Minister Narendra Modi, on Friday approved the construction of a 3rd and 4th rail line on the Ballari – Guntakal section in Karnataka and Andhra Pradesh.

The project covering three districts across Karnataka and Andhra Pradesh will increase the existing Indian Railways network by about 46 km, the government said.

"The proposed multi-tracking project will enhance connectivity to approximately 99 villages, which are having a population of about seven lakhs . The capacity enhancement will improve rail connectivity to several prominent tourist destinations across the country, including Ballari Fort, Sri Kumara Swamy Temple" a statement from the government said.

It also stated that the proposed project is an essential route for transporting commodities such as iron ore, dolomite, limestone, iron and steel, coal, fertilizers, and food grains.

"The capacity augmentation works will result in additional freight traffic of magnitude 16.22 Million Tonnes Per Annum," the statement said.

Lok Sabha clears Bill to deal with exam leaks amid ruckus

ASAD REHMAN & ANONNA DUTT
New Delhi, July 29

WRAPPING UP A two-day debate punctuated by acrimonious exchanges as the Opposition mounted a sharp attack on the government over the police crackdown on student protesters in Delhi, the Lok Sabha on Wednesday passed the stringent Public Examination (Prevention of Unfair Means) Amendment Bill, 2026 by a voice vote amid sloganeering by the Opposition.

While Leader of Opposition Rahul Gandhi's remarks against Union Home Minister Amit Shah over the police crackdown led to stormy

Opposition MPs stage a protest in the Lok Sabha during the Monsoon session of Parliament, in New Delhi on Wednesday.

PM chairs high-level meet with secretaries, focus on Viksit Bharat

ENS Economic Bureau
New Delhi, July 28

PRIME MINISTER Narendra Modi on Tuesday chaired the second high-level meeting with secretaries, with the focus on "accelerating progress towards the goals of Viksit Bharat", the Prime Minister's Office said in a statement.

While reviewing the agenda for ministries and departments dealing with finance and economy, commerce and industry, and technology sectors, the PM said that while significant investments are being made in infrastructure, equal priority has to be given to develop indigenous technologies and highlighted the importance of technological self-reliance and building domestic capabilities in critical sectors.

As per the statement, Modi also said new academic courses should be planned in partnership with industry so that the workforce has the skills required by emerging and future industries.

Sarnath now India's 45th World Heritage site



UNESCO described Sarnath as one of four principal Buddhist pilgrimage sites identified by the Buddha himself. UNESCO

HT Correspondent
letters@hindustantimes.com

VARANASI: Twenty-eight years after entering UNESCO's Tentative List, Sarnath in Uttar Pradesh has made it on the UNESCO World Heritage List.

The site, where Gautama Buddha is believed to have delivered his first sermon after attaining enlightenment, has now become Uttar Pradesh's fourth and India's 45th World Heritage site.

Prime Minister Narendra Modi took to X to hail the designation. "A proud moment for every Indian! Delighted that Sarnath in Uttar Pradesh has been inscribed on the UNESCO World Heritage List," he said.

"This recognition celebrates India's profound civilisational and spiritual heritage. It will also inspire more people across the world to come to Sarnath and connect with the ideals of Lord Buddha," added the PM.

The move was announced during the 48th Session of the World Heritage Committee. UNESCO described the site as one of four principal Buddhist pilgrimage sites identified by the Buddha himself. "...After flourishing as a major Buddhist centre, Sarnath declined in the 12th century CE and fell into obscurity until its rediscovery in the 19th century," its website said.

Union culture minister Gajendra Singh Shekhawat also took to X on a jubilant note. "Sarnath reflects the profound spiritual and philosophical contributions of Indian civilisation to humanity."

State culture minister Jaiveer Singh said the achievement reflected Uttar Pradesh's effort to bring the many strands of its civilisational heritage into national and international focus.

Conservation architect Abha Narain Lambah, who prepared Sarnath's nomination, said it rested upon something larger than the significance of individual monuments. "Sarnath brings together the place of the First Sermon, the beginnings of the Buddhist Sangha, some of the earliest Buddhist architectural forms and a pilgrimage tradition spanning nearly 2,500 years," she said.

Thank you, friends: Modi woos youth again as Insta reel gets 303 million views

NEW DELHI, JULY 24

Prime Minister Narendra Modi on Friday posted his second Instagram reel in 24 hours after his midnight post on anti-paper leak measures garnered over 303 million views, setting a new world record on the social media platform. Modi also

Becomes most viewed on platform in 24 hours

curb paper leaks, Modi said, "Thank you, friends. Yesterday night I got a chance to meet you. Thanks for the response to the video and for

PM's message to key ministries: Be youthful, dynamic and adaptable

TIMES NEWS NETWORK

New Delhi: PM Narendra Modi Tuesday told top officials of key economic ministries that govt must remain youthful and forward looking, a message that came days after he took to Instagram amid Gen Z-led protests against paper leaks.

"...a govt must always remain youthful, dynamic, forward-looking, continuously adapting to

aling with finance, commerce, industry and technology.

He also called for the active participation of young entrepreneurs in key sectors, while asking officials to devise courses in consultation with the industry so that the workforce is equipped with skills required in emerging sectors. While education institutions have been producing a large number of engineers, professionals and

The other strong message was on addressing disinformation. "PM also emphasised the importance of proactive communication on strategic sectors where the country is undertaking major initiatives, to counter misinformation and unfounded fears surrounding such efforts," the statement said.

He also underlined the need to keep citizens at the centre of every policy and decision. "Emphasising that reforms are not merely a fashio-

అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి

హృదయపూర్వక నివాళులు (ఆగస్టు 16)

జాతీయ భద్రత, ప్రజా సంక్షేమానికి అంకితమైన ధీరుడు

సాంస్కృతిక జాతీయవాదాన్ని తన పని సంస్కృతిలో భాగం చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్లప్పుడూ జాతీయ భద్రత, ప్రజా సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చారు. తన జాతీయవాద దృక్పథం, నిష్కళంకమైన వ్యక్తిత్వం, దేశానికి అంకితం చేసిన జీవితం ద్వారా భారతీయ రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేశారు. అణుపరీక్షలు, కార్గిల్ యుద్ధం ద్వారా అభివృద్ధి చెందుతున్న భారతదేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పడమే కాకుండా, దేశంలో సుపరిపాలన స్వప్నాన్ని కూడా సాకారం చేశారు. ఆయన దూరదృష్టి, ఆశయాలు 'వికసిత భారత్' సంకల్పానికి నిరంతరం బలాన్ని చేకూరుస్తూనే ఉంటాయి...

- అటల్ బిహారీ వాజ్‌పేయి అనుసంధాన దార్శనికత 21వ శతాబ్దపు భారతదేశాన్ని బలోపేతం చేసింది.
- ఆయన తన జీవితాన్ని బలమైన, సుసంపన్నమైన, స్వయం సమృద్ధిగల భారతదేశ నిర్మాణానికి అంకితం చేశారు.

“

భారత పూర్వ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా దేశప్రజలందరి తరఫున నా హృదయపూర్వక నివాళులు. దేశ సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చూపిన అంకితభావం, సేవా నిరతి ప్రతి ఒక్కరినీ వికసిత, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావడానికి నిరంతరం ప్రేరేపిస్తూనే ఉంటాయి.

నరేంద్ర మోదీ,
ప్రధాన మంత్రి

న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI NO.: DELTEL/2020/78829 AUGUST 16-31, 2026

RNI Registered No DELENG/2020/78811 (Publishing Date: August 04, 2026 Pages: 42)

EDITOR IN CHIEF
Dhirendra Ojha
Principal Director General
Press Information Bureau, New Delhi

PUBLISHER:
Kanchan Prasad
Director General, on behalf of
Central Bureau Of Communication

PUBLISHED FROM:
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003